


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 25 జులై 2025 పేజీలు 8




కొత్తకోటలో

- మాకు ఇచ్చేది ఇచ్చేయండి ... విద్యార్థులు ఏమైనా పర్వాలేదు..!
- గురుకుల నవోదయ కోచింగ్‌ల పేరుతో చిన్నారీ విద్యార్థుల నరకయాతన
- గత కొన్ని ఏళ్లుగా హాస్టల్స్‌కు అనుమతులు లేకున్నా ఏదేచ్ఛగా కొనసాగుతున్న వైనం
- మూత్రశాలలు. మరుగుదొడ్లు. స్నానాల గదులు అంతంతే
- ప్రాణాలు పోతున్న డీఈవో. ఎంఈఓల నిర్లక్ష్యం..?

# విద్యాశాఖ పనిచేస్తుందా..?








**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలంలో విద్యాశాఖ ఉందా ..? ఉంటే ఆ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారా..? ప్రతినెల వేలకు వేల రూపాయల జీతాలు తీసుకుంటూ ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తున్నారా అనే ప్రశ్న తలెత్తక మానదు... ప్రైవేటు పాఠశాలలు కోచింగ్ సెంటర్ల తో విద్యాశాఖ అధికారులు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని నిబంధనలు పాటించనీ కోచింగ్ సెంటర్ల పట్ల చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.. ప్రభుత్వ. ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలను అమలు చేయాల్సిన విద్యాశాఖ అధికారులు కంచె సేను మేసిన విధంగా పూర్తిగా నిర్లక్ష్యంగా బాధ్యతల పట్ల వ్యవహరిస్తున్నట్లు తేట తెల్లమవుతుంది. మాకు ఇచ్చేది ఏదో ఇచ్చేయండి విద్యార్థులు ఏమైనా మాకు పరవాలేదు.. అనే సంకేతాన్ని అధికారులు అమలు చేస్తున్నారా ? అనే ఆరోపణలు ఉన్నాయి.. కొత్తకోట మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా గురుకులాల కోచింగ్ సెంటర్లు నిర్వహించడం తోపాటు అదేభవనంలో హాస్టల్స్‌ను నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వ హాస్టల్స్ తప్ప ప్రైవేటు పాఠశాలల్లో హాస్టల్‌లు నిర్వహించేందుకు అనుమతులు లేవు.. అలాగే కోచింగ్ సెంటర్లను నిర్వహించేందుకు కూడా అనుమతులు లేవు. ఇవన్నీ చేస్తున్న



మిగతా 2లో

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

### - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలించిన కలెక్టర్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా చిన్నజ ట్రం ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్ తదితర అంశాలపై తనిఖీ నిర్వహించారు. అనంతరం డిఎంహెచ్వో కార్యాలయాన్ని తనిఖీ చేసి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. జిల్లాలో వైద్య సేవలు నిరుపేదలకు అందేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డిఎంహె చ్వో జిల్లాలో సిబ్బంది వివరాలు తెలియజేశారు. అనంతరం నారాయణపేట మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబరు 6లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల బేస్ మెంట్ లెవెల్ పనులను జిల్లా కలెక్టర్ తనకి నిర్వహించి నాణ్యతగా ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ డి. జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డి జానకి తెలిపారు. భద్రత దృష్ట్యా అన్ని మండలాల్లోని పోలీస్ అధికారులు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం నిర్వహించిన గూగుల్ మీట్లో ఆమె మాట్లాడుతూ అధికారులందరూ ప్రతి మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రధానంగా ప్రవహిస్తున్న దుందుభి, కోయిల్సాగర్, జిన్నారం, గొండ్యాల, రంగా రెడ్డి పల్లి, దాదాపూర్ వాగులు, ఎర్రకుంట, కొత్తచెరువు, ట్యాంక్ బండ్, రైల్వే అండర్ బ్రిడ్జ్, రైల్వే అండర్ బ్రిడ్జ్, పరివాహ ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలు, యువకులు సెల్ఫీలు, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లోకి వెళ్లొద్దని, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోవద్దన్నారు. వాహనదారులు జాగ్రత్తగా, నెమ్మదిగా ప్రయాణించాలని, రహదారుల్లో ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదం జరిగే అవకాశముంటుందని, వర్షాలకు చిన్న బ్రిడ్జిల వద్ద ప్రవహిస్తున్న నీటిని దాటొద్దన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీస్ సాయం పొందవచ్చని చెప్పారు. ప్రజలంతా పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు.

## జూరాలకు స్వల్పంగా వరద ప్రవాహం

### - ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి
### - 60 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి

**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది అంతే మొత్తంలో కూడా దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 8,929 టీఎంసీలుగా ఉన్నది. స్పిల్ వే గేట్ల ద్వారా 5 గేట్లు ఎత్తి 20,530 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. అలాగే ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కోసం 37,465 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 46 క్యూసెక్కుల నీరు నెట్టెంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని బీమా లెఫ్ట్ వన్ ద్వారా 650 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 820 కుడి కాలువ ద్వారా 550 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 200 క్యూసెక్కుల నీటిని మొత్తం 61,326 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
25 జూలై 2025

## కొత్తకోటలో విద్యాశాఖ పనిచేస్తుందా..?

(మొదటిపేజీ తరువాయి)

హాస్టల్లో కనీస సౌకర్యాలు వసతులు ఉన్నాయంటే అవి లేవు..! విద్యార్థులు ఉదయం పూట ఒకటి. రెంటికి పోవాలంటే నరకయాతనను ప్రత్యక్షంగా చూడాల్సిన పరిస్థితి.. బాత్రూంల దగ్గర పెద్ద క్యూ లైన్ ఉండడంతో చిన్నారి బాల బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.. చలికాలం వర్షాకాలంలో కూడా చల్లటి నీటితోనే స్నానం చేసే పరిస్థితి కోచింగ్ సెంటర్లలో ఉన్నది.. ఇంత జరుగుతున్న మరి కొత్తకోట మండలంలో విద్యాశాఖ ఉందా అంటే ఉన్నది కానీ వారు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు అని తేలిపోయింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా నేటికి ఎంఈఓ కొన్ని ప్రైవేటు పాఠశాలల పరిశీలనకు వెళ్లలేదు. కొత్తకోట పట్టణం ఎక్కడో మారుమూలలో లేదు జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న పట్టణం అయినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. చిన్నారి బాల బాలికలు నేలపై పడుకోలేక చన్నీటితో స్నానం చేయలేక సరైన మరుగుదొడ్లు లేకపోవడంతో ఆ బాధ ఎవరితో చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉంది.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల తల్లిదండ్రులు పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు బ్రతుకుతెరువుకు వలస వెళుతూ 50 నుండి 60 వేల రూపాయలు ఫీజులు కట్టి విద్యార్థులను ఇక్కడ వదిలేసి వెళితే వారి బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉంది.. కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఉదయం టూషన్ అంటూ. సాయంత్రం వరకు పాఠశాల అంటూ అనుమతులు తీసుకొని అధికారులను భూరుడి కొట్టిస్తున్నారు. విద్యార్థి సంఘాల నాయకులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న అసౌకర్యాలు. కోచింగ్ సెంటర్ల లో ఉన్న ఇబ్బందుల పై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రెండు కోచింగ్ సెంటర్ లను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటాం... ఎంఈఓ కృష్ణయ్య...కొత్తకోట పట్టణంలో పాఠశాలలకు అనుమతులు తీసుకొన్న రెండు పాఠశాలల యజమానులు అందులో కోచింగ్ సెంటర్లు నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చింది క్షేత్రస్థాయికి వెళ్లి వారిపై చర్యలు తీసుకుంటామని ఎంఈఓ కృష్ణయ్య వివరణ ఇచ్చారు..

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల కేంద్రంలో నీ ఎస్సి హాస్టల్లో విద్యార్థులకు గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శిరీష ఆధ్వర్యంలో 85 మంది విద్యార్థులకు హెల్త్ క్యాప్ నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించారు విద్యార్థులలో 46 విద్యార్థులకు టేక్ రెంటు హెల్త్ చెకప్‌లు చేయడం జరిగిందని ఆమె తెలిపారు కార్యక్రమంలో ఎస్సి హాస్టల్ వార్డెన్ విజయ్ కుమార్ పిహెచ్ఎన్ శోభారాణి ఏఎన్ఎం పద్మావతి పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పొలికేపాడు గ్రామానికి చెందిన వడ్డే మాను శీను (35) ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన శీను భార్య సుజాతతో బుధవారం రాత్రి కుటుంబ తగాదాలతో గొడవ పడగా భార్య సుజాత అవసర నిమిత్తం ఇంట్లో నుండి బయటకి వెళ్ళగా భర్త శీను ఇంట్లో ఉరి వేసుకున్నాడు ఈ విషయాన్ని గ్రహించిన సుజాత ఇంటి పక్క వారిని పిలిచి అతని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు భార్య సుజాత గురువారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఎస్సై తెలిపారు

## నేరాల అదుపుకు నిఘా నేత్రాలు దోహదం : రాజ్ కుమార్ రెడ్డి

### - మరికల్ సరస్వతీదేవి దేవాలయం వద్ద సీసీ కెమెరాను ఏర్పాటు చేయించిన భీష్మరాజ్ ఫౌండేషన్

**మరికల్ మేజర్‌న్యూస్:** నేరాల అదుపుకు నిఘా నేత్రాలు ఎంతగానో దోహదపడుతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల గుర్తుతెలియని దుండగులు దేవాలయంలోకి చొరబడి హుండిని అపహరించుకుపోయారని, దేవాలయం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని మరికల్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ సరస్వతీదేవి దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని కోరారు. అందుకు స్పందించిన రాజ్ కుమార్ రెడ్డి దేవాలయ ప్రాంగణంలో సీసీ కెమెరాను ఏర్పాటు చేయించి గురువారం వాటిని దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అంతకుముందు దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి దుబాయ్ రాములు, కమిటీ సభ్యులు ఆశప్ప, అర్చకులు శివప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, ఎం.సంతోష్, శ్రీనివాస్, అశోక్, చామకూర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సొంత జిల్లలని అబివృద్ధి చేసే ఆలోచన లేదు
### - బిజెపి స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలలో పోటీకి సిందంగా ఉంది
### - బిజెపి రాష్ట్ర నాయకులు ధారసింగ్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, కేవలంలో కక్ష పూరిత ధోరణితో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు ధారసింగ్ అన్నారు. గురువారం మధ్యాహ్నం చిన్నంబావి మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేర్లు మార్చడం, బూతులు మాట్లాడడం తప్పా ప్రజల బాగోగులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎవరైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమ లు చేయాలని ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయించి కేసులు నమోదు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. మహిళకు ప్రతి ఒక్కరికీ రూ.2500, ఇంటిలో ఇద్దరికి రూ.4వేల పింఛన్, కల్యాణలక్ష్మికి ప్రభుత్వం ఇచ్చే రూ.లక్షతో పాటు తులం బంగారు అందజేస్తామన్నా హామీలు కూడా అమలు కావడం లేదన్నారు. రైతులు, ఉద్యోగులు, మహిళలు ఇలా ప్రతి వర్గాన్ని మోసం చేస్తుండడంతో అందరూ ఆగ్రహంతో ఉన్నారని త్వరలో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కొల్లాపూర్ నియోజకవర్గంలో జటప్రోల్ గ్రామంలో ఈ నెల 18 వ తేదీన నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 98 జీఓ బాధితుల గురించి మాట్లాడుతూ దాని గురించి స్థానిక మంత్రి చూసుకుంటారని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సొంత ఉమ్మడి జిల్లా వ్యక్తి ముఖ్యమంత్రి హెూదాలో ఉండి ఇంత చిన్న సమస్య తీర్చక పొగ సమస్యను దాటేసే ప్రయత్నం చేయడం విడ్డురమన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు వారి సొంత జిల్లా అభివృద్ధి కోసం నిదులన్ని తరలించారని అన్న వ్యక్తి ఇప్పుడు అధికారంలో ముఖ్యమంత్రిగా ఉండి సొంత జిల్లాల అభివృద్ధిని మరిచారా అని ప్రశ్నించారు. గతంలో సింగోటం నుంచి గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ కోసం 146 కోట్ల రూపాయలతో వెచ్చించారు ఇప్పుడు దానిని 247 కోట్లకు పెంచినా కూడా పని ముందుకు కావటం లేదని కేవలం కమిషన్ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. అదేవిధంగా చిన్నంబావి మండలంలో హామీలకె పరిమతమైన ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ కార్యాలయలు, ప్రభుత్వ స్కూల్, హాస్పిటల్ ఇలా చెప్పుకుంట పోతే ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, మండల ఇంచార్జ్ మల్లికార్జున్ ,సీనియర్ నాయకులు నాగేంద్రం, నంది శేఖర్ రెడ్డి ,గోపాల్ నాయుడు, తగర నరసింహ, సంపత్, లింగస్వామి ,యువ నాయకులు కొత్త హరికాంత్ ,డి ఎన్ రాము, కార్తీక్ నాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## లోకపల్లి లక్ష్మమ్మ ఉత్సవాలు ప్రారంభం : వైభవంగా పల్లకి సేవ



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** లోకపల్లి సంస్థాన రాణీ లక్ష్మీదేవి శ్రావణమాస ఉత్సవాలు గురువారం ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలను పురస్కరించుకొని ఉదయం 11 గంటలకు నుండి ఆలయ పూజారి శ్రీ సోమశేఖర్ స్వామి ఇంటికి ఎక్లాస్‌పూర్ భక్తులు మరి గ్రామ పెద్దలు చిన్నారు లు భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పూజారింటికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి పల్లకిని మోసుకొని నారాయణపేట పురవీధుల గుండా తిరుగుతూ, ఎక్లాస్ పూర్ గ్రామానికి చేరుకుని ఆలయానికి అమ్మ వారి పల్లకిని భజన కీర్తనలతో చేర్చారు. ఈనెల 25న తొలిశ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు, పరిశుభ్రత వంటి కార్యక్ర మాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలు శ్రావణమాసం నెలరోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. పల్లకిసేవ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేముల మధుసూదన్ రెడ్డి, లప్ప అశోక్, రాధాకృష్ణ, కన్న జగదీష్, పిల్లి నరసింహులు, కండక్టర్ హనుమంతు చంద్రశేఖర్ గౌడ్, మరియు అమ్మవారి మహిళా సేవా సమితి సభ్యులు సురేఖ రాంబాబు గ్రామ పెద్దలు, బండ గుండ పెద్ద రాంరెడ్డి, బాలాజీ రావు, పిల్లి వెంకటేష్ మరియు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యకర్తలు పాల్గొని అమ్మవారి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు.

## రైతుల సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు : మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గురువారం రోజు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షుడు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కి రైతుల సమస్యలు పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి ఆంక్షలు లేకుండా , కాంగ్రెస్ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకారము మరియు కాంగ్రెస్ ఎలక్షన్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రెండు లక్షల రుణమాఫీ ఇంతవరకు చాలామంది రైతులకు మాఫీ కాలేదు తక్షణమే మాఫీ చేయాలని అదేవిధంగా ఈ సీజన్లో చాలామంది రైతులకు రైతు భరోసా రాలేదు కావున , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఇట్టి విషయాన్ని దృష్టి సారించి వెంటనే రానటువంటి రైతులకు రైతు భరోసా వెయ్యాలి వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందో దాన్ని వెంటనే అమలు చేయాలి అదేవిధంగా కవులు రైతులకు రైతు భరోసా చెల్లించాలని, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించి,తక్షణమే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి, అదేవిధంగా సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందజేయాలని పళ్ళతోట రైతులను ఆదుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, బిజెపి జిల్లా నాయకులు కొత్త కాపు మాధవ రెడ్డి,రామన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,వినోద్ గౌడ్ కోటేశ్వర్ రెడ్డి,వై కొండారెడ్డి బిజెపి పెబ్బేర్ రూరల్ మండలాధ్యక్షుడు నాగరాజు యాదవ్,మాజీ మండల అధ్యక్షుడు కృష్ణ,కొత్తకోట మాజీ టౌన్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అమర్నాథ్, జ్ఞానేశ్వర్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ నితిన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

**ఊట్కూర్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలో పంచాయతీ ఆవరణలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు అనిల్, సమీ, వెంకట్రావు, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు దీంతో అధికారులను పిలిపించి సమస్యపై ఆరా తీశారు కాసేపు స్థానికులకు అధికారులకు డ్రైనేజీ విషయంపై వాగ్వాదం జరగగ కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్ యువత ప్రధాన కార్యదర్శిగా తిరుపతయ్య



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు గోవిందుగారి తిరుపతయ్యను,బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి డా.లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడేమోని నర్సిములు, మాజీజడ్పీటీసీ ముత్యాల రవీందర్‌రెడ్డిలు నియమిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ నన్ను పార్టీ యువత ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు, జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డికి, మాడేమోని నర్సిములు, మాజీ జడ్పీటీసీ ముత్యాల రవీందర్ రెడ్డికి ధన్యవాదాలని, మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం చేపట్టే ప్రతి కార్యక్రమానికి ముందుండి పార్టీ కార్యక్రమాలను విజయవంతం కావడానికి కృషి చేస్తానని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.తిరుపతయ్యకు మండల పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు,ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## సత్యనారాయణ స్వామి కాలనీలో సమస్యల పరిష్కారాని కృషి చేస్తా

### - మున్సిపల్ చైర్ పర్సన్ కే. పుష్పలత



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డు శ్రీ సత్యనారాయణస్వామి కాలనీ లో నెలకొన్న సమస్యల పరిష్కారాని కృషి చేస్తా నని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. గురువారం కాలనీలో పర్యటించిన ఆమె అక్కడ నెలకొన్న సమస్యలను చూసి నివ్వెరపోయారు. కాలనీ మొత్తం లో ఒక్క సి సి రోడ్డు లేకపోవడం, డ్రైనేజీ లు సరిగా లేకపోవడంతో కాలనీవాసులు చైర్ పర్సన్ కు తమ సమస్యలను చెప్పుకొచ్చారు. ఆమెకాలనీ వారితో మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో సిసి, డ్రైయిన్ లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్,కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్. కాలనీ అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఇల్లెందుల శ్రీకాంత్, కాలనీ పెద్దలు రమేష్ గౌడ్, నాగరాజు గౌడ్,గోల్డెన్ రాజేష్,నర్సింహా గౌడ్,జెటు ఓజా కూరగాయల నర్సింహా.కాంగ్రెస్ నాయకులు అశోక్ యాదవ్,అనంత కిషన్, విజయ భాస్కరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎరువుల పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదు : మార్కెటింగ్ జేడి పద్మ హర్ష




**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** రైతులకు సరఫరా చేసే ఎరువుల పంపిణీలో అవకతవక లు జరిగితే సహించేది లేదని చట్టరీత్య చర్యలు తప్పవని రాష్ట్ర ఫెర్టిలైజర్ మానిటరింగ్ అధికారి మార్కెటింగ్ జేడీ పద్మ హర్ష ఎరువుల డీలర్లను హెచ్చరించారు. గురువారం జడ్చర్ల పట్టణంలోని ఎన్ఏసిఏ ఫార్మర్ సర్వీసింగ్ కేంద్రాన్ని మార్కెటింగ్ ఏడి బాలమణితో కలసి ఆకస్మికంగా ఆకస్మికంగా తనిఖీ చేయటం చేశారు. ఆమె మాట్లాడుతూ తనిఖీ లో బాగంగా ఫర్టిలైజర్ దుకాణాల్లోని రిజిస్టర్లు, బిల్‌బుక్స్, ఇన్వాయిస్‌లను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ఎరువుల పంపిణీ పిఓఎస్ మెషీన్ల ద్వారా జరుగుతుందా లేదా అని రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎరువుల డీలర్లు ఎక్కడ నిబంధనలకు విరుద్ధంగా అమ్మరాదని అధిక ధరలు వసూలు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్, జడ్చర్ల సహాయ వ్యవసాయ అధికారి ఎ. ఆంజనేయులు,మండల వ్యవాధికారి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన రెవెన్యూ అదనపు కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** భూత్పూర్ మండలం అమిస్తాపూర్ సారిక టౌన్ షిప్‌లో తెలంగాణ మహాత్మా జ్యోతి రావు పూలే బి.సి బాలికల గురుకుల పాఠశాలను గురువారం రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి సందర్శించారు. విద్యార్థినిలు చదువు పై దృష్టి పెట్టి బాగా చదువుకొని జీవితంలో స్థిరపడి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. వంట చేసే సిబ్బంది పరిశుభ్రమైన వాతావరణం లో వంట చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# జడ్చర్లలో వంతెనల నిర్మాణాల కోసం మంత్రి సీతక్కకి వినతి

### - రూ.44.10 కోట్లతో తొమ్మిది ప్రాంతాల్లో ఏర్పాటుకానున్న కొత్త వంతెనలు
### - నియోజకవర్గంలో తీరనున్న ప్రజల వర్షాకాల కష్టాలు
### - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల అర్బన్ మేజర్‌న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గంలో తొమ్మిది ప్రాంతాల్లో వంతెనలు కట్టడానికి గత ఏడాదిలో తాను చేసిన ప్రతిపాదనల కోసం అవసరమైన రూ.44.10 కోట్ల ను వెంటనే మంజూరు చేసి, వంతెనల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేసినట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన మంత్రి సీతక్క వంతెనల నిర్మాణాలకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారని వెల్లడించారు. గత ఏడాది జూన్ నెలలో తాను జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో వంతెనలు నిర్మించాల్సిన అవసరమున్న ప్రాంతాలను గుర్తించి వీటి నిర్మాణానికి నిధులను కేటాయించాల్సిందిగా కోరామని గుర్తు చేసారు. ఈ విషయంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సీతక్క పంచాయితీ రాజ్ ఈఎన్సీకి ఆదేశించడంతో దీనికి సంబంధించిన అధికారిక ప్రక్రియ మొదలైయిందని ఆయన తెలిపారు. జడ్చర్ల మండలం లింగంపేట నుంచి నల్లకుంట తాండాకు వెళ్లే మార్గంలో వంతెన నిర్మాణానికి రూ.4.50 కోట్లు, ఎక్వాయిపల్లి నుంచి లింగంధన వెళ్లే మార్గంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.3 కోట్లు, నెక్కొండ నుంచి బైరంపల్లి వెళ్లే మార్గంలో వంతెన నిర్మాణానికి రూ.4.50 కోట్లు, కొండేడు నుంచి తుపడగడ్డ తాండా మార్గంలో వంతెన నిర్మాణానికి రూ.4.50 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. అలాగే బాలానగర్ మండలంలో జాతీయ రహదారి నుంచి ఉడిత్యాల, మోతీఘనపూర్, సూరారం మార్గంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.3 కోట్లు, శేరిగూడ నుంచి బోడజానంపేట్ కు వెళ్లే రోడ్డులో వంతెన నిర్మాణానికి రూ.6 కోట్లు మంజూరు చేయాల్సిందిగా ప్రతిపాదించామని చెప్పారు. నవాబుపేట మండలంలో వీరశెట్టిపల్లి నుంచి దయాపంతులపల్లి మీదుగా హాజీపూర్ వెళ్లే మార్గంలో వంతెన నిర్మాణానికి రూ.2.40 కోట్లు ప్రతిపాదించామన్నారు. రాజాపూర్ మండలంలో రాయపల్లి నుంచి కుచ్చర్కల్ వెళ్లేరోడ్డులో బ్రిడ్జి నిర్మాణానికి రూ.6 కోట్లు, మిడ్జిల్ మండలంలో వల్లభరావుపల్లి నుంచి చౌటకుంటతాండా మీదుగా వేముల వెళ్లే మార్గంలో వంతెన నిర్మాణానికి రూ.10.20 కోట్ల చొప్పున మొత్తం తొమ్మిది వంతెనల కోసం రూ.44.10 కోట్లు మంజూరు చేయాల్సిందిగా ప్రతిపాదించామని అనిరుధ్ రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రక్రియ గత ఏడాదిలోనే మొదలైయిందన్నారు. అయితే ఈ ప్రాంతాల్లో వంతెనలు లేని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుండటం, ముఖ్యంగా వర్షా కాలంలో ప్రమాదాలు కూడా సంభవిస్తుడటంతో ఈ వంతెనలకు నిధుల మంజూరు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, వాటి నిర్మాణాను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా తాను మంత్రి సీతక్కను కలిసి కోరామని వివరించారు. వంతెనల నిర్మాణాలను వెంటనే నిధులు మంజూర్రై, వాటికి సంబంధించిన నిర్మాణ పనులు కూడా త్వరలోనే ప్రారంభమౌతాయని అనిరుధ్ రెడ్డి తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### - స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కార్యశాల
### మండల ఇన్చార్జీ ఆంజనేయులు




**లింగాల, మేజర్‌న్యూస్:** దేశంలోఅతి పెద్ద జాతీయ పార్టీ అయిన బిజెపిని సంస్థగతంగా బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మద్దతుదారులను గెలిపించి సత్తా చాటాలని స్థానిక సంస్థల కార్యశాల బిజెపి మండల ఇన్చార్జ్ ఆంజనేయులు అన్నారు. గురువారం లింగాలలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్ అధ్యక్షతన స్థానిక సంస్థల మండల కార్యశాల సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలలో పోటీలలో ఉండాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి మద్దతుదారులు ఎన్నికల బరిలో ఉండాలన్నారు తీర్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై బిజెపి నేతలు సమాలోచనలు చేసి మండల నాయకులు, బూతు అధ్యక్షులు, కార్యకర్తలు నుండి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశ సమగ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి పథకాల ఫలాలు అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల చెంతకు చేర్చే విధంగా కృషి చేయాలి అన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ బిజెపి పార్టీని బూతు స్థాయి నుంచి పటిష్ఠ పరిచాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల ఎండగడుతూ ప్రజల అండగా నిలుస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పరిచయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇంచార్జ్ రమేష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు గువ్వని నవీన్, మాజీ అధ్యక్షులు యాదగిరి సత్యేశ్వరం,ఎన్నికల కార్యశాల మండల కన్వీనర్ నాయకపు మహేశ్వరం, విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ కేసులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

### - ఫ్రైడే - డ్రై డే పక్కగా నిర్వహించాలి
### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి
### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తిప్రతినిధి మేజర్‌న్యూస్:** వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రి ని తనిఖీ చేశారు. ఈ.డి.డి రిజిస్టరు, ల్యాబ్ ఇన్వెస్టిగేషన్ రిజిస్టరు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రతి గర్భిణీ ఎ.ఎన్.సి నమోదు పక్కగా ఉండాలని సూచించారు. ప్రసవం రోజులు దగ్గరపడినప్పుడు ఆశావర్కర్లు అందుబాటులో ఉండి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుచున్న సి.సెక్షన్లు, అబార్షన్లపై దృష్టిపెట్టి నియంత్రించాలని మెడికల్ సిబ్బందిని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వచ్చే జ్వరం కేసుల నివేదిక తీసుకొని వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తకోటలో గత సంవత్సరం డెంగ్యూ కేసులు ఎక్కువగా వచ్చాయని, వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రై డే రోజు డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో నీటి నిల్వ లేకుండా, పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. కొత్తకోట మున్సిపాలిటీలో బస్తీ దవాఖాన కొరకు భవనం చూడాలని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌ను ఆదేశించారు. కొత్తకోట పెబ్బేరు



జాతీయ రహదారి మిరాసపల్లి వద్ద మహిళా సంఘాల పెట్రోల్ బంక్ కు స్థల పరిశీలన మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయిస్తున్న నేపథ్యంలో కొత్తకోట పెబ్బేరు మధ్య మిరాస్ పల్లి వద్ద జాతీయ రహదారి పై మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకునేందుకు స్థలం పరిశీలించారు. జాతీయ రహదారి పై ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పెట్రోల్ బంక్‌కు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వెంటనే డి.పి.ఆర్ సిద్ధం చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి ఉమాదేవిని ఆదేశించారు. పెద్దగూడెం గ్రామ శివారులో నడుస్తున్న జ్యోతిబాపూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ జ్యోతి బా పూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ సరైన వసతులు లేకపోవడమే కాకుండా అధికంగా అద్దె చెల్లిస్తుండటంతో వనపర్తి పట్టణం నాగవరం పరిధిలోని యూత్ ట్రైనింగ్‌సెంటర్ (వై.టి.సి) భవనానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని డి.ఆర్డీఓను సూచించారు. జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సైదయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, పి.డి.డిఆర్‌డిఓ ఉమాదేవి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

సూర్య
www.suryaa.com
శుక్రవారం
25 జులై 2025

## తమరి సలహాలు వినే కెసిఆర్ కుటుంబం బ్రష్టు పట్టిపోయింది : కాంగ్రెస్ నేత వినోద్ కుమార్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సలహాలు విని కెసిఆర్ కుటుంబం బ్రస్టు పట్టిపోయిందని కాంగ్రెస్ నేత వినోద్ కుమార్ ఎద్దేవా చేశారు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ సూచనలు సలహాలు ఏమాత్రం అవసరం లేదని అన్నారు. మీ సూచనలు సలహాలు విని కెసిఆర్ కుటుంబంలో కవిత లిక్కర్ కేసులు కేటీఆర్ డ్రగ్స్ కేసులో కేసీఆర్ రాజకీయంగా బ్రష్టు పట్టిపోయాడని ఆయన దేవ చేశారు మీ సలహాలు విని స్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని ఉచిత సలహాలు ఇవ్వడం మానుకోవాలని మాజీ మంత్రికి సూచించారు. కాంగ్రెస్ పార్టీకి కేవలం అభివృద్ధి చేయడమే ఎజెండాగా పెట్టుకుందని శిలాఫలకాలు వేసి ఆర్భాటాలు చేసే అలవాటు లేదని అన్నారు. మీ నేరాల చిట్టా అక్రమణాల చుట్ట మా వద్ద ఇంకా ఉందన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంపీ వెంకటేష్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల గురించి బీసీల గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రికి లేదన్నారు. బీసీలను జైలలో పెట్టి కొట్టించిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు 23 శాతానికి బీసీలు రిజర్వేషన్ తగ్గించినప్పుడు బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మహబూబ్నగర్ ని విద్యారంగంలో మొదటి స్థానంలో నిలపడమే ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి లక్ష్యమని వెల్లడించారు. అందులో భాగంగానే విద్యా వ్యవస్థకు సంబంధించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సిరాజ్ కాదిరి పాల్గొన్నారు.

## పంట మార్పిడితో అధిక లాభాలు సాధించవచ్చు : రావేఫ్ విద్యార్థినిలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** రసాయనాలు అధికంగా వాడడం వలన భూమిలో పోషక లోపాలు ఏర్పడి పంట దిగుబడులు తగ్గుతాయని పంట మార్పిడి చేయడం వలన అధిక లాభాలు సాధించవచ్చునని రావే విద్యార్థినిలు రైతులకు సూచించారు గురువారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని రైతులకు రావే విద్యార్థులు పంటల పైన అవగాహన కల్పించారు వర్షాలు అధికంగా పడుతున్న క్రమంలో పొలంలో నీరు నిల్వ లేకుండా తీసివేయాలని వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు వర్షాలు అధికంగా ఉండడం వలన ఆకు తెగులు బెడద ఎక్కువగా ఉంటుందని వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో రావే విద్యార్థులు లావణ్య శివాని వర్షా సృజన నందిని వెన్నెల నమిత రమ్య గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఉప్పునుంతలలో వినతి



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని %వీ=ా% మరియు %వీుణ% ఆఫీసులో వికలాంగుల సాధన కమిటీ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని %వీ=ా%ని కోరారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగులు పాలనలో భాగస్వామ్యం కావడం ద్వారా రాజీవ్ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటి పథకాలు సమర్థవంతంగా అమలవుతాయని, కోటా ప్రకారం వికలాంగులకు పూర్తిస్థాయిలో ప్రయోజనాలు అందుతాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో, తక్షణ నిర్ణయంతో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగుల నియామకానికి సిఫార్సు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కన్వీనర్ రాజశేఖర్, ఉప్పునుంతల మండల కన్వీనర్ పాతుకుల నిరంజన్, కో-కన్వీనర్ నాగరాజు గౌడ్, దివ్యాంగ నాయకులు లింగం గౌడ్, శీను, గెలవయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదు

**- పోలీస్‌స్టేషన్‌ను అకస్మిక తనిఖీ**

**- జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా అంకితభావంతో పనిచేయాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తెలిపారు. గురువారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని వివిధ రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే పిటిషన్ లను నమోదు చేస్తున్నారా లేదా రోజుకి ఎన్నిపిటిషన్‌లు వస్తున్నాయి వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారని రిసెప్షన్ ఉమెన్ కానిస్టేబుల్ మహాలక్ష్మి ని అడిగి తెలుసు కొని పలు సూచనలు చేశారు, అదేవిధంగా పోలీస్ స్టేషన్ లోని లాక్‌అప్ రూమ్‌ని పరిశీలించి, లాకప్ రూమ్‌ని ఏవిదంగా నిర్వహిస్తున్నారని డ్యూటీ లో వున్న హెడ్ కానిస్టేబుల్‌ను ఎస్పి అడిగి తగు సూచనలు చేశారు, పోలీస్ స్టేషన్‌లోని ఏఎస్‌ఐలతో మాట్లాడుతూ నేమ్ ప్లేట్, యూనిఫామ్ సరిగ్గా లేనందున ఎస్పీ హెచ్చరించారు, డ్యూటీలో వున్న ప్రతి ఒక్కరు యూనిఫామ్ ను నిబంధనలకు అనుగుణంగా ధరించాలని ఎస్పీ ఆదేశించారు, మళ్ళీఇలాంటి తప్పులుచేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బి, నాగార్జున, డి.ఎస్.పి సాయి రెడ్డి వెంకటరెడ్డితో మాట్లాడుతూ ఇటీవల జరిగిన దొంగత నాల ఇన్వెస్టిగేషన్ ఎంత వరకు వచ్చింది అనే విషయాలను తెలుసుకున్నారు, పట్టణంలో జరిగిన దొంగతనాలను చేధించి, దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ చేయాలనీ ఎస్పీ పలు సూచనలు చేశారు, పోలీస్ స్టేషన్ ఆవరణ ను ఎస్పీ పరిశీలించారు, వర్షాకాలంలో పెరిగే పిచ్చి మొక్కలను తొలగించి, దోమలు, ఈగలు లేకుండా పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్పి సూచించారు, కల్వకుర్తి పట్టణానికి దూరంగా జనసంచారం తక్కువగా ఉన్న ప్రాంతాలలో తప్పకుండా కాలనీ ప్రజలు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ సూచించారు. ఆయన వెంట డి.ఎస్.పి సాయిరెడ్డి వెంకటరెడ్డి, సీఐ బి, నాగార్జున, రెండవ ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉప్పునుంతల ఉపాధ్యాయుడు జాతీయస్థాయిలో విద్యా శిక్షణ కార్యక్రమానికి ఎంపిక



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** నూతన విద్యా విధానం 2020 (%చీజూ% 2020)లో భాగంగా, బోధనా-అభ్యసన ప్రక్రియలను ఆసక్తికరంగా మార్చేందుకు "విద్యలో పప్పెట్రి పాత్ర" అనే అంశంపై రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లోని సెంట్రల్‌కాంప్లెక్స్ రీజియనల్ ట్రైనింగ్ సెంటర్ (%జజ=%)లో ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 10, 2025 వరకు జరిగే 15 రోజుల జాతీయ స్థాయి విద్యా శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ నుంచి 10 మంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వీరిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులుఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గాజుల వెంకటేష్ మరియు జీడిపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న రఘురాంఉత్తమ బోధనా పద్ధతుల కోసం ఎంపికయ్యారు.గత నెలలో హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో, ఈ ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారుల సమక్షంలో తమ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి, విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, మరియు వనరులను సమకూర్చుకోవడానికి చేపట్టిన వినూత్న బోధనా పద్ధతులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. వీరి అద్భుతమైన ప్రదర్శన ఆధారంగా జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమానికి ఎంపికయ్యారు. అభినందనలు ఈ ఘనత సాధించిన గాజుల వెంకటేష్ మరియు రఘురాంలకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు చందన, సంగీత, మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు విద్యా అభిమానులు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ ప్రాంతం గర్వించ దగ్గ రచయిత్రి శాంతాదేవి

**- ప్రముఖ కథ. నవల. రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవిని సన్మానించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి ట్రైన్ మేజర్‌న్యూస్:** ప్రముఖ కథ,నవల రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవిని జిల్లా ఎస్పీరావులగిరిధర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని శాంతాదేవి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి కథనవల రంగంలో "ప్రతిభా పురస్కారం "అందుకున్న వనపర్తి చెందిన శాంతాదేవిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గత అరవై ఏళ్లకు పైగా కథ నవల రచయిత్రిగా ఆమె పాఠక లోకాన్ని తమ రచనలతో అలరించారని ఎస్పీ అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పోల్కంపల్లి శాంతాదేవి పేరు పొందిన రచయిత్రిగా వెలుగొందారని,ఆమె నవలలు సినిమాలుగా, టీవీ సీరియల్స్‌గా వచ్చాయని,ఆమె రచనలపై వివిధ విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు చేసి డాక్టరేట్ పట్టాలను కూడా అందుకున్నారని ఎస్పీ రావుల గిరిధర్ గుర్తు చేశారు. దాదాపు ఎనభై దాక నవలలు,వందకు పైగా కథలు రాసిన పోల్కంపల్లి శాంతాదేవి తెలంగాణ ప్రాంతం గర్వించదగ్గ రచయిత్రి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఎస్పీ, సుబ్బరాజు న్యాయవాదులు, శ్రీరామ్ రావ్, మన్మోహన్ రావ్, రఘువంశి రావ్, అశోక్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలీ

**- జిల్లా ఎస్పి రావుల గిరిధర్ - జిల్లా వ్యాప్తంగా 7 కేసులు నమోదు**



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్-11 ప్రారంభమై 20 రోజుల వ్యవధిలోనే వనపర్తి జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగుతుందని, అన్ని శాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు జూలై 1 నుండి పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా టీమ్‌లు ఏర్పాటు చేసి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హోటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారి ని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో 50 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు సంరక్షణ స్థలాలకు చేర్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలలో చేర్పించారు జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 కేసులను నమోదు చేసినట్లు, తెలిపారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవని హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇంకా వారం రోజులు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాలకార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ ఎస్సై, రాము, ఏ.హెచ్.టి.యు ఎస్సై, అంజద్, లేబర్ ఆపిసర్, రఫీ,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, రవిరాజు, నరేందర్ హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ అమ్మ దర్శనం చేసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గురువారం రోజు అల్లంపూర్ లోని జోగులాంబ అమ్మ వారి దర్శనం చేసుకున్నమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమావాస్య సందర్భంగా శక్తిపీఠం అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో వేదపండితులు స్వాగతం పలికి ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### - జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులు గౌడ్





**గోపాలపేట మేజర్ న్యూస్:** ఎరువులను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ ఫర్టిలైజర్ షాపుల యజ మానులకు హెచ్చరిం చారు గురువారం మండల పరిధిలోని బుద్ధారం గోపాల్పేట గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు కొనుగోలు సమయంలో కచ్చితంగా రసీదులు ఇవ్వాలని తెలిపారు నకిలీ పురుగుల మందులు ఎరువులు విక్రయిస్తే వ్యాపారుల లైసెన్సులు సీజ్ చేస్తామని అన్నారు. గ్రామ శివారులో ఉన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు రైతులకు వరిపంటలో కూలీల కొరత అధికమించడానికి వరిని వెదజల్లే పద్ధతిలో విత్తుకోవాలని రైతులకు సూచించారు ఈ పద్ధతిలో విత్తనం కూడా ఎకరాకు 12 నుంచి 15 కేజీల వరకు సరిపోతుందని వివరించారు వెదజల్లే పద్ధతి వల్ల టైం ప్రకారం లేటు కాకుండా విత్తనాలు విత్తుకోవచ్చు అని అన్నారు ఈ పద్ధతితో దిగుబడి పెరుగుతుందని పంట సాగు అయ్యే ఖర్చులు రైతులకు తగ్గుతుందని తెలిపారు అంతేకాక వరిలో ప్రస్తుతం కనిపించే సల్ఫర్ ప్రభావం వల్ల వరి పంట ఎరుపు రంగులోకి మారుతుందని దీనికిగాను మళను ఆరబెట్టాలని తీవ్రత ఎక్కువగా ఉంటే సాఫ్-400%స్త్రతీ% ఎకరాకు పిచికారి చేయాలని లేదంటే స్ప్రింట్ పౌడర్ 400 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలని రైతులకు సూచించారు ఆయన వెంట వ్యవసాయ అధికారి కరుణశ్రీ ఏఈఓ నాగరాజు జయప్రకాష్ ఉన్నారు.

## ఉపాధ్యాయులందరూ సమయాపాలన పాటించాలి



**ధరూర్ మేజర్న్యూస్:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల సముదాయ సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాఠశాల లో సమయపాలన పాటించాలని, మరియు ప్రతి ఒక్కరూ కాంప్లెక్స్ సమావేశానికి సమయానికి రావాలని అలాగే సమావేశంలోముఖ్యంగా గ్రంధాలయ నిర్వహణ గురించి చాలా వివరించడం జరిగింది. ముఖ్య విషయాలు ఏమనగా గ్రంథాలయం అనేది మన ఆర్థిక సంపద కంటే విలువైనది, అలాగే పుస్తక పఠనం మరియు మౌఖిక పఠనం కూడా చాలా ముఖ్యమైనది. పుస్తక సేకరణ కూడా ఒక హాబీలా ఏర్పరచుకోవాలని అలాగే గ్రంథాలయ లో పుస్తకాలను అరుదుగా సేకరించుకొని బాధితరాలకు కూడా వాటిని ఉపయోగపడే విధంగా చూసుకోవాలని అలాగే పాఠశాలలో కూడా మీకు అందుబాటులో ఉన్న పుస్తకాలను సేకరించి పాఠశాలలో ఉంచండి. ముఖ్యంగా గ్రంథాలయ నిర్వహణ సమితి గురించి పుస్తకం స్థాయి పుస్తక పఠనం గురించి, వాటి ఆవశ్యకత గురించి వాటిలో ఉపాధ్యాయుల పాత్ర గురించి మాట్లాడడం జరిగింది. అలాగే ఎఫ్ ఎల్ ఎన్ పరీక్ష గురించి పాఠశాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రవీంద్ర బాబు మరియు రిసోర్స్ పర్సన్స్ చక్రవర్తి మరియు అస్లాం ప్రకాష్ మహేష్ రాఘవచారి తదితరులు మరియు సిఆర్పి నరసింహులు పాల్గొనడం జరిగింది.

# కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య

- టీజీపీఎస్సీ నుంచి అనుభవజ్ఞులైన అధ్యాపకుల నియామకం
- విద్యార్థులను చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్న తల్లిదండ్రులు




**కోడేరు, మేజర్ న్యూస్:** కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన వసతులతో నాణ్యమైన విద్య అందించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తూ విద్యార్థులలో నిగూడంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవని నరసింహులు అన్నారు. ఈ విద్యా సంవత్సరం టీజీపీఎస్సీ నుంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులు కళాశాలలో నియామకమై పనిచేస్తుండడంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రులలో నమ్మకం పెరిగిపోయి ఈ సంవత్సరం కళాశాలలో ప్రవేశాల సంఖ్య కూడా పెరుగుతున్నదని ఆయన తెలిపారు. అదేవిధంగా కళాశాలలోని అధ్యాపకులకు విద్యార్థులలోని నైపుణ్యాన్ని గుర్తించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి అభివృద్ధి పరచేందుకు గాను ప్రతి అధ్యాపకుడికి అదనపు బాధ్యతలు అప్పగించి ప్రతి ఒక్క అధ్యాపకుడు చురుకుగా పనిచేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆదర్శవంతంగా నిలిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే విద్యార్థుల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ను నిర్వహించేందుకై ఆసక్తి కలిగిన ఇద్దరు అధ్యాపకులను పిడి స్థానంలో బాధ్యతలు అప్పగించి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కోడేరుతోపాటు కోడేరు చుట్టు పక్కల గల గ్రామాలనుంచి పదవ తరగతి పాసైన విద్యార్థులు, అలాగే పదవ తరగతి పాసై ఇంటర్లో డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులకు కూడా మళ్లీ ప్రవేశాలు కల్పించేందుకు అవకాశం కల్పిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**భవిష్యత్తులో ఎస్సైని అవుతాను..**



నా పేరు భాస్కర్, మాది తీగల పల్లి గ్రామం. ప్రతిరోజు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ విద్యను అభ్యసిస్తున్నాను. నాలోని నైపుణ్యాలను గుర్తించి ప్రిన్సిపాల్ భగవని నరసింహులు సార్ ప్రోత్సహిస్తున్నారు. భవిష్యత్తులో ఎస్సై అయ్యేందుకు కృషి చేస్తాను. అధ్యాపకులు నిర్వహించే క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటాను.

*– భాస్కర్, ఇంటర్ సెకండియర్, కోడేరు జూనియర్ కళాశాల*

**కళాశాలలో ప్రవేశాలు పెరుగుతున్నాయి**



కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల సంఖ్య పెరుగుతున్నాయి. పదవ తరగతి పాసైన విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లకుండా కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొంది నాణ్యమైన విద్యను పొందాలి. కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని సౌకర్యాలు మెరుగుగా ఉన్నాయి. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు గుర్తించి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యను సద్వినియోగం చేసుకోవాలి. అలాగే ఇంటర్లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులకు కూడా మళ్లీ ప్రవేశం కల్పిస్తున్నాం.

*: ప్రిన్సిపల్ భగవని నరసింహులు.*

# ఆగ్మార్క్ నియమాల ప్రకారం కోడిగుడ్లు సరఫరా చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**గద్వాల ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు,రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు ఆగ్మార్క్ నియమాల ప్రకారం కోడిగుడ్లు సరఫరా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు తెలిపారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు కోడి గుడ్ల కొనుగోలుకు జిల్లా స్థాయి టెండర్ ఫ్రీ-బిడ్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీలు,రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ వంటి సంస్థలకు (మధ్యాహ్న భోజన పథకం మినహా) ఒక సంవత్సరం పాటు గుడ్ల సరఫరా కోసం టెండర్ ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో అవసరమయ్యే 1 కోట్ల 34లక్షల 16వేల 862 గుడ్లను సరఫరా చేసేందుకు ఆన్లైన్ ద్వారా టెండర్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22 నుండి 30 తేదీ సాయంత్రం 5 గంటల వరకు బిడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకుని అంతర్జాలంలో బిడ్లను సమర్పించాలన్నారు. సమర్పించిన బిడ్ల హార్డ్ కాపీలను జూలై 30 తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఐడీఓసీ, హాల్ ఎఫ్-8ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. జూలై 31 మధ్యాహ్నం 3:000 గంటలకు టెక్నికల్ బిడ్లను తెరవడం జరుగుతుందని, ఆగస్టు 1 ఉదయం 11:00 గంటలకు ధరల బిడ్ తెరవడం జరుగుతుందని తెలిపారు. పౌల్ట్రీ రంగంలో అనుభవం ఉన్న తెలంగాణ రైతులకే ఈ టెండర్కు అర్హులని, ఆగ్మార్క్,ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ, ఐ.ఎస్.ఓ 22000:2018 సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.గడిచిన 3 సంవత్సరాలలో కనీసం ఒక్క ఏడాది ?15 కోట్ల గుడ్ల సరఫరా అనుభవం ఉండాలని,ప్రతి సంవత్సరం ?4 కోట్ల టర్నోవర్, 40% ఉత్పత్తి స్వంతంగా ఉండాలన్నారు. గరిష్టంగా 8 జిల్లాలకు దరఖాస్తు చేయవచ్చని, టెండర్ ప్రక్రియ పారదర్శకంగా ఉంటుందని దరఖాస్తులు http://tender.telangana.gov.in ద్వారా డిజిటల్ సంతకంతో సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత,డీడబ్ల్యూఓ సునంద విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిఫ్ట్ ఏ స్మైల్లో భాగంగా తట్ట పార - రహదారి బాట

### - బాసు హనుమంతు నాయుడు



**గద్వాల్ ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలో ప్రాధాన కూడలి లలో గుంతలను పూడిచే కార్యక్రమానికి హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు. బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలలో గుంతల పూడిక కార్యక్రమం. పాలకులారా అధికారులారా ఇప్పటికైనా మీ మొద్దు నిద్రని విడి గద్వాల నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించండి. మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని చౌరస్తాలో బిఆర్ఎస్పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన గుంతలు పూడిచే కార్యక్రమానికి బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు. పట్టణంలోని తనే స్వయంగా ట్రాక్టర్ ను నపుకుంటూ వెళ్లి, గుంతలు ఉన్నచోటు,కంకర వేసి,పూడ్చివేశారు. అనంతరం, కృష్ణవేణి చౌక్ నందు కేక్ కట్ చేసి, కేటీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ముఖ్య చౌరస్తాలో రోడ్డులకు గుంతలలో కనీసం కంకర వేయలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు. అభివృద్ధి మంత్రంగా జపించే పాలకుల్లారా గద్వాల నియోజకవర్గ రోడ్డు ల పై దృష్టి సరించాలని కోరారు. మా ప్రజా నాయకుడు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని, పట్టణంలోని గుంతలు పూడించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
25 జులై 2025

## నాయి బ్రాహ్మణుల కులవృత్తిపై హైకోర్టు తీర్పు బాధాకరం



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని నాయి బ్రాహ్మణులు త్యాగరాజ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల నాయకులు గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నిరంజన్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల కులవృత్తిని ఎవరైనా నిర్వహించుకోవచ్చు అని హైకోర్టు ఇచ్చిన తీర్పు చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కులవృత్తిని నమ్ముకున్న నాయి బ్రాహ్మణ కుటుంబాలకు ఈ తీర్పు శాపంగా మారిందని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం పేరుతో కులవృత్తులు కూలిపోతున్నాయని వాటిని నమ్ముకున్న ప్రజలు బజారున పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి వారి కుల వృత్తులకు రక్షణ కల్పించాలని కోరారు. మండలంలోని నాయి బ్రాహ్మణులు అంతా సంఘటితంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో శుభం, ఆ శుభం ఏమి జరిగినా ముందుండేది నాయి బ్రాహ్మణులేనని గుర్తు చేశారు. ప్రభుత్వ పెద్దలు అన్ని తెలిసినా హైకోర్టు తీర్పులపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యేక చట్టం తీసుకురావాలని అందుకు నాయి బ్రాహ్మణులు అందరం కలిసికట్టుగా హక్కుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, శ్రీనివాసులు, మాధవయ్య, సత్యనారాయణ, హుస్సేన్, శేఖర్, లింగం, నిరంజన్, వెంకటస్వామి, మురళి, సత్యనారాయణ, ధనరాజ్, సుధాకర్, బిచ్చన్న, శ్రీనివాసులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**- టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ టి.శ్రీనివాసరావు.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గద్వాల పట్టణ పోలీస్‌స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ. టి.శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించి,పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ టీవీ కెమెరాల పనితీరుని పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డులను మరియు సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ఏఏ విధులు నిర్వహిస్తున్నారో సిబ్బంది పనితీరును పరిశీలించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి సమయంలో పోలీస్ విధులను పటిష్టం చేయాలని, పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ మరియు బీట్ డ్యూటీలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో సిబ్బంది గౌరవంగా మెలగాలని, వచ్చినా ఫిర్యాదుపై తక్షణమే విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు. పోలీస్ స్టేషన్‌లలో పరిశుభ్రత మరియు 5ఎస్ సూత్రాలను పాటించాల్సిన ఆవశ్యకతను వివరించారు. స్టేషన్ ఆవరణంలో మొక్కలను నాటి పచ్చదనం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ.టి. శ్రీనివాస్, టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి,కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,మోనేష్,రాజా రెడ్డి,గంజిపేట రాజు ,పటేల్ జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బీచుపల్లి,అంగడి బసవరాజ్,వెంకటేశ్వర రెడ్డి,వెంకటేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి, ఎస్.రాము నాయుడు, చక్రిదర్ రెడ్డి,పచర్ల శ్రీనివాసులు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,రామకృష్ణ ముదిరాజు, శ్రీ రాములు,బాసు గోపాల్, మహదేవప్ప, వీరేష్ గౌడ్, ముని మౌర్య,కంగారు తిమ్మప్ప, నక్క రవి, అనిల్, లోకేష్, నరసింహులు, రాజు, రవి, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదువుతు ఉత్తమ ఫలితాలు సాధించాలి





**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రతివిద్యార్ధి ఉన్నత లక్ష్యంతో చదువుతూ అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్‌వారి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై నిబద్ధతతో శ్రద్ధ చూపితే ఏ లక్ష్యమైనా చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మాటలను పాటిస్తూ క్రమశిక్షణతో కష్టపడి చదివితే, ఉన్నత స్థాయికి చేరగలరని అన్నారు.ఒక చిన్న గ్రామం నుంచి చదువుతోనే ఐఏఎస్ స్థాయికి చేరినట్టు పేర్కొంటూ, ఎక్కడి నుంచి వచ్చామన్నది కాదు ి కన్న కలలను కృషితో విజయాన్ని సాధించాలన్నారు. గతేడాది రాష్ట్రంలో 32వ స్థానంలో ఉన్న గద్వాల జిల్లా,ఈ సంవత్సరం 26వ స్థానానికి చేరి 10.36% మెరుగుదల సాధించినట్లు తెలిపారు.పదవ తరగతి విద్య భవిష్యత్తుకి పునాది కనుక ఇప్పుడే దృష్టి పెట్టాలని, ఎంతసేపు చదువుతామన్నది కాదు, ఎంత శ్రద్ధగా చదువుతున్నావ ్నదే ముఖ్యమనీ స్పష్టం చేశారు. విద్యార్థుల ఫలితాలు మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వారం జిల్లాలో పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అవసరాలను తెలుసుకొని, విద్యారంగంలో వారు ముందుకు సాగేందుకు నిరంతరం తగిన చర్యలు తీసుకుతుంటామని తెలిపారు.ఈ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లు, భవనాల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ ఏడాది కనీసం 90 శాతంపై మార్కులతో 20 మందిపై విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మంచి ఫలితాలు సాధించిన వారిని స్వాతంత్ర్య దినోత్సవం,గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఘనంగా కలెక్టరేట్‌లో సత్కరిస్తామని అన్నారు. 1933లో స్థాపితమైన ఈ పాఠశాల,2033 నాటికి వందేళ్ళు పూర్తవుతుందన్నారు. ఇక్కడి నుంచే ఎస్‌బీఐ ఛైర్మన్ వంటి గొప్ప వ్యక్తులు ఎదిగినట్లు గుర్తుచేస్తూ, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా భవిష్యత్తులో గొప్ప స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.చదువుతో పాటు శారీరక ఆరోగ్యం కూడా అవసరమని, విద్యార్థులు ప్రతి రోజు వ్యాయామం చేయాలని సూచించారు. తల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై పూర్తిగా దృష్టి పెట్టాలని,ప్రతి విద్యార్థి రోల్ మోడల్‌గా ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు. పదవ తరగతి విద్యార్థుల కోసం లాంగ్వేజ్ మెటీరియల్ రూపొందించి అందించిన హెల్పింగ్ హాండ్స్ కలెక్టర్ హర్షం వ్యక్తం చేసి,ట్రస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డిని అభినందించారు. ఈ మెటీరియల్‌ను ఉపయోగించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటీ ట్రస్ట్ చైర్మన్ రత్న సింహ రెడ్డి,మండల విద్యాధికారి శ్రీనివాసులు గౌడ్, ప్రధానోపాధ్యాయులు రేణుక దేవి, ట్రస్ట్ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరికి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూలై 1 నుండి పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా టీమ్ లు ఏర్పాటు చేసి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హోటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారి ని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో 50 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు సంరక్షణ స్థలాలకు చేర్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించారు జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 కేసులను నమోదు చేసినట్లు,తెలిపారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవని హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇంకా వారం రోజులు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ ఎస్సై రాము , ఏ.హెచ్.టి.యు ఎస్సై, అంజద్, లేబర్ ఆపిసర్, రఫీ,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, రవిరాజు, నరేందర్ హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అర్హులైన వారందరికీ గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో అర్హులైన వారందరికీ గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఇంటికి మాసానికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రజా పాలనలో గృహ జ్యోతి కోసం దరఖాస్తు చేసుకొని ఇంకా లబ్ధి పొందని వారు ఎంతమంది ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా, 1.26 లక్షల మంది అప్లై చేయగా, ఇంకా 44 వేల మంది లబ్ది పొందడం లేదని విద్యుత్ అధికారులు బదులిచ్చారు. అయితే ఆ 44 వేల మందికి పథకం ఎందుకు కవర్ కాలేదో కారణాలను పేర్కొంటూ రిపోర్టు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. వారిలో ఎంతమంది తప్పుడు యూఎస్సీఎన్ నెంబర్ కారణంగా పథకానికి దూరం అవుతున్నారని వివరాల్ని సమర్పించాలని ఆదేశించారు. ఒక్క అర్హుడు కూడా మిగలకుండా అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో శంకుస్థాపనకు నోచుకోని ఇంకా గ్రౌండ్ చేయని సబ్ స్టేషన్లు ఎన్ని ఉన్నాయని కలెక్టర్ తెలుసుకున్నారు. గ్రౌండ్ చేయకపోవడానికి గల కారణాలను తెలుసుకుని వేగంగా గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సబ్ స్టేషన్ లో నిర్మాణానికి సంబంధించి భూమి విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని, అందుకు అనుగుణంగా రెవెన్యూ అధికారులు భూమిని కేటాయించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా నిర్మాణం ప్రారంభమై ఇంకా పెండింగ్లో ఉన్న వాటిని వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ రాజశేఖర్, ఇతర విద్యుత్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల స్వామి దేవాలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నీలహళ్లి గ్రామ సమీపాన ఉన్న శ్రీ రామాలయం దేవస్థానంలో అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా రామాలయం కి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని రామాలయం కమిటీ సభ్యులు రామాంజనేయులు తెలిపారు. ప్రతి అమావాస్య కు స్థానిక భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు శ్రీ సీతారాముల దర్శనం కోసం వస్తున్నారని రామాలయం అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావాలని తెలిపారు.

## పెద్ద చింత రేవులలో పోటెత్తిన భక్తులు





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. ఆలయ అర్చకులు జోషి భీమసేన చారి ఆధ్వర్యంలో పవిత్ర కృష్ణా జలాలతో స్వామివారికి అభిషేకం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు శ్రీ ఆంజనేయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

## మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ కరుణాకర్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల డిగ్రీ మహిళా కళాశాలను ఫుడ్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ సందర్శించి తనిఖీ చేయడం జరిగింది.వంటగదిని మరియు మంచినీటి నాణ్యత పరిసరాల పరిశుభ్రత మొదలగు వాటిని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థుల రూములను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం తయారు చేసి పెట్టాలని, విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించడం జరిగింది. విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ బాగా చదువుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కిచెన్ గార్డెన్ పెంచాలని సూచించడం జరిగింది. విద్యార్థులకు పెట్టె భోజనాన్ని రుచికరంగా చేయాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. సంతోషం వ్యక్తం చేసినందుకు ప్రిన్సిపాల్ బంగి హుస్సేనప్ప హర్షం వ్యక్తం చేశారు.

## అమావాస్య సందర్భంగా ఆంజనేయస్వామికి అభిషేకాలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని అమావాస్య సందర్భంగా బూర్జు గడ్డ ఆంజనేయస్వామి ఆలయంలో పాలాభిషేకం తో పూజలు నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అన్నదాన కార్యక్రమం లో నీరటి నరసింహులు నాయుడు.నర్సింహులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బిఐ వారి సౌజన్యంతో జన్ సురక్ష క్యాంప్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట మండల పరిధిలోని శాసనపల్లి గ్రామంలో కౌన్సిలర్లు అనసూయ, వెంకటేష్ గార్లు నారాయణపేట బ్యాంక్ మేనేజర్ తో కలిసి జన్ సురక్ష క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ బీమా పథకాల గురించి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ లాంటి స్కీములను ప్రతి ఒక్కరూ చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నారాయణపేట బ్యాంక్ మేనేజర్ రాజనిష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా బిజెపి పార్టీ కార్యకర్తలు పనిచేయాలి. బిజెపి మండల అధ్యక్షులు పిట్టల శ్రీరాములు




**బిజినపల్లి మేజర్ న్యూస్:** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో అత్యధిక స్థానాలు బిజెపి పార్టీ కైవసం చేసుకోవడం తత్యమని ఆ దిశగా బిజెపి కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పిట్టల శ్రీరాములు పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి దోమ తిరుపతిరెడ్డి సూచనల మేరకు మండల అధ్యక్షులు శ్రీరాములు ఆధ్వర్యంలో మండల కార్యాలయం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో నిలబడాలని ఆసక్తి ఉన్న నాయకులందరూ నిరంతరం ప్రజల్లో ఉండాలని వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని గ్రామంలోని నాయకులు అందరూ సమన్వయంతో పని చేయాలని అత్యధికంగా ఎంపీటీసీ సర్పంచ్ వార్డు మెంబర్ గెల్చుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జాకీర్ హుస్సేన్ ఉన్నారు.

## శివ కుమార్‌ను అభినందించిన ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత శివ కుమార్ ను గురువారం ఢిల్లీలోని కన్స్టిట్యూషన్ క్లబ్‌ఆఫ్ ఇండియాలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషా మార్లెనా అభినందించారు. శివ కుమార్ ఆధ్వర్యంలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్వామివివేకానంద సేవ బృందం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను అలాగే శివ అగ్రి క్లినిక్ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను మాజీ ముఖ్యమంత్రికి వివరించారు. అందుకు ఆమె శివ కుమార్ ను అభినందించారు, రానున్న రోజుల్లో యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీహార్ రాష్ట్రం రాష్ట్రపతి అవార్డు గ్రహీత మంటు కుమార్, తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : టీఎస్ యుటిఎఫ్



**కోడేరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం కోడేరు మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ బృందం డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఖాళీ పోస్టుల భర్తీ, బదిలీలు, ప్రమోషన్లు, పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వంటి కీలక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌యుటిఎఫ్ తరపున డిమాండ్ చేస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను మరియు పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు కోడేరు టీఎస్ యుటిఎఫ్ మండల ప్రెసిడెంట్ మహేష్, భాస్కర్, కృష్ణ, జ్ఞానేంద్ర, శివ పాల్గొన్నారు.

## సస్పెండ్ అయిన కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలి

**కోడేరు, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో సస్పెండ్ అయిన నలుగురు పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలని కోడేరు మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఒక ప్రకటనలో కోరారు. పంచాయతీ కార్యదర్శులను ప్రతి పనిలో భాగస్వామ్యం చేస్తూ, పని ఒత్తిడి కల్పిస్తూ వారి ఇబ్బందులను గుర్తించకుండా నేడు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయడం సమంజసం కాదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు ఏది చెప్తే సెక్రటరీలు కూడా అదే చేస్తారని, అంతకుమించి ఎలాంటి సొంత నిర్ణయాలు తీసుకోరని, ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు గుర్తించి సానుకూల దృక్పథంతో నలుగురు పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలని పలువురు పంచాయతీ కార్యదర్శులు కోరారు.

## అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలోఅన్నదానం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నేటి నుంచి శ్రావణ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో గురువారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని మండల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ తెలుగు నెలల్లో 5వ,నెల శ్రావణ మాసాన్ని చాలా పవిత్రంగా భావిస్తామని,వర్షాకాలంలో వచ్చే ఈ నెలలో ప్రతి రోజూ ఆధ్యాత్మికంగా విశేషమైన ప్రాముఖ్యతని కలిగి ఉంటుందని,ఇకనుండి ప్రతి అమావాస్యకు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శివాలయం దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మం, పురుషోత్తం, యాదయ్య, శివ, శేఖరా చారి, రాజు, జర్నలిస్ట్ వీరేష్, శ్రీను, అమర్ సింగ్, ముంత నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో గర్భిణీ ప్రసవం- పురుడు పోసిన అంబులెన్స్ సిబ్బంది



**రేవల్లి మేజర్ న్యూస్ :** నిండు గర్భిణికి పురిటి నొప్పులు ఎక్కువై వనపర్తి వైద్యశాలకు తరలిస్తుండగా, మార్గం మధ్యలోనే ప్రసవించిన సంఘటన మంగళవారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన సమాచారం మేరకు రేవల్లి గ్రామానికి చెందిన పూజకు అర్ధరాత్రి పురిటి నొప్పులు అధికమవడంతో 108 వాహనంకు సమాచారం అందించారు. వెంటనే ఈఎంటి గణేష్, పైలెట్ కిరణ్ కుమార్ చారి అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి తరలించారు.కానీ అక్కడికి వెళ్తున్న క్రమంలో గోపాల్‌పేట్ సమీపంలో నొప్పులు ఎక్కువ కాగా పూజ కు 108 సిబ్బంది పురుడు పోశారు.ఆమెకు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చురు. ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు, ఆపద సమయంలో పూజకు సహజ కాన్పు కు సహాయం చేసినందుకు 108 సిబ్బందికి గర్భిణీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి




**రేవల్లీ మేజర్ న్యూస్ :** రేవల్లీ పోలీస్ స్టేషన్లో ఉన్నటువంటి శివకుమార్ (42) సం, కానిస్టేబుల్ అనారోగ్యంతో గురువారం మరణించడం జరిగింది. నిజాయితీ మారుపేరుగా మండలంలో శివకుమార్ పనిచేయడం జరిగింది. గత శివరాత్రి పండుగ సమయంలో గట్టు మల్లయ్య గుడి దగ్గర పోయినటువంటి బంగారు గొలుసు ను బాధ్యత గా వ్యవరించి భాదితులకు అప్పగిచ్చాడం చేశారు.అటువంటి నిజాయితీ కలిగిన వ్యక్తి ఇలా అంటాత్తుగా మరణించడం మండల,అధికారులకు, నాయకులకు, ప్రజల కు హృదయాలను కాల్చివేసినదని పలువురు బాధను వ్యక్తం చేశారు. ఎస్ ఐ రజిత మాట్లాడుతూ బాధ్యత గా, నిజాయతి గా పనిచేసే శివకుమార్ ఇలా అనారోగ్యం తో మరణించడం తమను ద్రిగ్బంతి కి గురించేసిందని. అతని మృతి వారి కుటుంబానికి తీరని లోటని, అయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి డ్రగ్ ఇన్స్పెక్టర్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా నూతన డ్రగ్ ఇన్స్పెక్టర్ జి. వినయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయంలో అన్నదానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో లయన్ శరణప్ప గంజ్ కోడలు గీతా అంబ్రేశ్ జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యాంజనేయులు అన్నదానం చేశారు. సుమారు 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశామని అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, కడుమూరు శ్రీనివాస్, అంబాదాస్ రావు, కావలి తాయప్ప, కట్టా వెంకటేష్, సుకన్య శేఖర్, ఆలయ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళలకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఐటీ పరిశ్రమల రంగాన్ని అభివృద్ధి పరిచిన నాయకుడని, తెలంగాణ ప్రగతి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడని అన్నారు. రాబోవు రోజుల్లో పార్టీని పటిష్టపరిచి అధికారంలోకి తేవడానికి కృషి చేస్తున్న కేటీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో గురువారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయ ప్రాంగణంలో నాయకులు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మడేమోని నర్సిములు,తాజామాజీ జడ్పీటీసీ ముత్యాల రవీందర్ రెడ్డి,మాజీ యంపిపి కర్రోళ్ల శ్రీనివాస్,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరణం ప్రతాప్, మాజీ కోప్షన్ మెంబర్ తాహేర్, పార్టీ యువత అధ్యక్షులు మెండే శ్రీను, మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, హన్మంతు, అబ్దుల్లా, యాదయ్య, నవనీత్, రాజు నాయక్, మల్లేపగా నర్సిములు, జైపాల్ రెడ్డి, గండు తిరుపతయ్య, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని జన్మదిన వేడుకలు నిర్వహించారు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా గురువారము అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అమీనొద్దీన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జబ్బు నర్సయ్య యాదవ్, కౌన్సిలర్ అంతటి శివ, మాజీ కౌన్సిలర్ బెల్లి బాలరాజు, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, నాయకులు గంట్ల సురేష్, ఖలీల్ ఖాన్, తిరుపతి, శ్రీకాంత్, సాదిక్, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలంలో కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు గురువారం నాడు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోజులకు పండ్లు బన్ను లు పంపిణీ చేశారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో రైతులు అంతా కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్ శ్రావణ్ కుమార్ చంద్రశేఖర్ ఎండి గౌస్ ఓంకార్ లాలు నాయక్ మన్సూర్ మహేందర్ బిళ్ళ కంటి రాజు ఆర్ వెంకటయ్య హర్యానాయక్ శేఖర్ గౌడ్ ఏషమోనిశేఖర్ తోళ్ల రవి లక్ష్మయ్య శీను లచ్చ గౌడ్ సురేష్ బాలయ్య మాసయ్య పెంటయ్య విజయ్ గౌడ్ నాగరాజు గౌడ్ యాదయ్య నారాయణరావు గోపాలరావు బాలస్వామి నాను నాయక్ రాజు నాయక్ బాలు నాయక్ తదితరులున్నారు.



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేసిన ధరూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జనహృదయ నేత,యంగ్ అండ్ డైనమిక్ లీడర్,నేటి యువతకు నిదర్శనం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు జన్మదిన సందర్భంగా గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు ధరూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.కేటీఆర్ ఆయురారోగ్యాలతో,నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ రాజకీయ జీవితంలో ఇంకా ఎన్నో పదవులు అలంకరించాలని.. ఇలాగే ప్రజా జీవితంలో నిరంతరం కొనసాగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా వేడుకుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజా రెడ్డి,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భారత్ సింహ రెడ్డి,అబ్రహం,రామిరెడ్డి,వెంకటేష్,రవీంద్ర నాయుడు,మర్లబీడు వెంకటేష్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఈరోజు తెలంగాణ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకుడు, యువతకు మార్గదర్శి, తెలంగాణను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దిన దార్శనికుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని గ్రంథాలయంలో పాఠకులకు బిఆర్ఎస్వీ నాయకులు జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ఆధ్వర్యంలో పాఠకులకు ఉచితంగా బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం కుర్వ పల్లయ్య మాట్లాడుతూ... నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జోగులాంబ అమ్మ వారి దివ్యాశిషులు మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు కొమ్ము రంగస్వామి, చిన్న, నరసింహ, మహేష్, మహాదేవ్, రంగస్వామి, రాజు మరియు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



**ధన్వాడ మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా ధన్వాడ బస్టాండ్ దగ్గర కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ధన్వాడ మండల అధ్యక్షులు మద్దెల వీడు వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,గున్ముకుల మాజీ ఎంపీటీసీ డీ.సుధీర్ కుమార్ రావు, బీసీ సెల్ నాయకులు వడ్ల శాంతి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు జుట్ల సత్యనారాయణ గౌడ్,తమ్ములి కృష్ణయ్య, వెంకటయ్య గౌడ్, కే.నర్సింహులు, కుర్వచద్రప్పా, గున్ముకుల పార్టీ అధ్యక్షుడు రామేష్,వడ్ల రాములు,నర్సింహులు, మైనారిటీ నాయకులు నాసర్, మెకానిక్ భాను, తాజుద్దీన్, కుమాల్, జమాల్, యుత్ అధ్యక్షులు కృష్ణ దాస్,ఆటో భాస్కర్,ఇర్ఫాన్,వెంకటేష్, నవీన్, వంశి గౌడ్, బాలకృష్ణ పాల్గొన్నారు.



**మాగనూర్ మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో ఓ గొప్ప నగరంగా తీర్చిదిద్ది,రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక ఐటీ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురావడంలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోస్ట్ అశోక్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె మారెప్ప, సీనియర్ నాయకులు పూల రాము, డీజిల్ సాబన్న, వాకిటి రాజు,మహమ్మద్, మహేష్, గజపతి, నవీన్, రవి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రక్తదానం చేస్తే మరొకరి జీవితానికి వెలుగును ప్రసాదిస్తుందని బాసు హనుమంతు నాయుడు అన్నారు. మాజీ మంత్రి బిఆర్ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై,ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ ప్రజల తరపున కేటీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 135కోట్ల మందిలో అత్యవసర పరిస్థితుల్లో ఏటా ఐదు కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుందని,అయితే రక్తదాతల నుంచి లభించేది మాత్రం సుమారు 50లక్షల యూనిట్లు మాత్రమేనన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. రక్తదానం చేసిన వారిని బాసు హనుమంతు నాయుడు అభినందిస్తూ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, మోనేష్,రాజా రెడ్డి,గంజిపేట రాజు,పటేల్ జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బీచుపల్లి,అంగడి బసవరాజ్, వెంకటేశ్వర రెడ్డి,వెంకటేష్ నాయుడు,సోమశేఖర్ రెడ్డి, ఎస్.రాము నాయుడు, పచర్ల శ్రీనివాసులు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, రామకృష్ణ ముదిరాజు, శ్రీ రాములు, బాసు గోపాల్, మహదేవప్ప, వీరేష్ గౌడ్, మురి మౌర్య, కంగారు తిమ్మప్ప, నక్క రవి, అనిల్, లోకేష్, నరసింహులు, రాజు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**మద్దూర్ మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ను ఘనంగా జరుపుకున్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో ఉన్న షా గార్డెన్ లో బిఆర్ఎస్ లీడర్స్ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణులు ఒక్కరినొక్కరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వంచర్ల గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, నాయకులు, నెల్లి రాములు, బల్ల జగదీశ్వర్, బసప్ప, వెంకటయ్య, హబీబ్, ఫిర్ హైమద్, నరసింహ, నరేష్, సురేష్, విట్టల్, గోపాల్, బుల్లెట్ అంజి, ఎడ్ల పోన్నయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు వేధింపులకు గురైతే ధైర్యంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి




**ఊట్కూర్ మేజర్ న్యూస్** : జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఊట్కూర్ మండలం పులిమామిడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోలి షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ రాంగ్ కల్స్ సైబర్ నేరాలు మొదలగు విషయాల పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగాలిషీ టీం 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్స్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, బాల్య వివాహాలు చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా ఏ హెచ్ టీ యు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ టిబి పరీక్షలు చేసుకోవాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజలందరూ ప్రభుత్వ ఏర్పాటు చేసే క్యాంపుల్లో టీబీ, ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని డాక్టర్ చందన, డాక్టర్ విరోజా తెలి పారు. గురువారం నారా యణపేట మండలం తిరుమ లపురం గ్రామంలో టిబి మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతు ప్రజలు తమ ఆరోగ్యం విషయంలో ఎలాం టి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఎవరికి ఎలాంటి అనుమానాలు ఉన్న ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం పొందవచ్చని అన్నా రు. డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంటారనీ వారి దగ్గర పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. వారి కి కావాల్సిన మందులు పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రు ల్లో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో టిబి సూప ర్వైజర్ ప్రసాద్ ల్యాబ్ టెక్నీ షియన్ దశరథ్ ప్రసా ద్సుప్రవైజర్ సరస్వతి ఏఎన్ఎం ముస్కాన్ బేగం అనురాధ ఆశా వర్కర్స్ కల్పనా వెంకటేశ్వరి నర్సమ్మ కృష్ణవేణి జయ రేణుక మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లపై సమగ్ర విచారణ జరపాలి

### అర్హులైన పేద వారికి ఇండ్లు మంజూరు చెయ్యాలి



**ఊట్కూర్ మేజర్ న్యూస్** : మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ లో భాగంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద కుటుంబాలకు,మరియు ఇల్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టించుకోకుండా గ్రామ పంచాయతీ అధికారులు,రాజకీయ నాయకుల ఒత్తిడితో పేదలకు ఇవ్వవలసిన ఇండ్లను అర్హతలేని, వారికి,ఇదివరకే ఇండ్లు కలిగిన వ్యక్తులకు, అర్హుల జాబితాలో చేర్చుతూ,నిరుపేదలకు తీవ్రమైన అన్యాయం చేశారు.అనర్హులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లపై సమగ్ర విచరణ జరిపి చర్యలు తీసుకొని, అర్హత గల పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఊట్కూర్ మండల అధ్యక్షులు కోక్కు గౌతమ్ ఈ విషయాన్ని నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.

# క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - అత్యంత ప్రమాదకరం టీబీ - డాక్టర్ అఫ్రోజ్ పాషా



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఒకరి నుంచి ఒకరికి సోకే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి టీబీ. ఈ క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాగనూర్ వైద్యాధికారి అఫ్రోజ్ పాషా సూచించారు. టీబీ ముక్తుభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో గురువారం మండలంలోని గుడేబల్లూర్ గ్రామంలో టీబీ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఇందులో 72 మంది రోగులకు ఎక్స్రే తీయగా 5 మందికి టీబీ పాజిటివ్ ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా 72 మంది బీపీ రోగులు, ,72 మంది షుగర్ పేషెంట్లు అందులో 12 మందికి బీపీ ,ఇద్దరికి షుగర్ ఉన్నట్లు గుర్తించి వారికి సంబంధించిన మందులు అందించారు. 72 మందికి హెచ్ఐవి , విడిఆర్ఎల్ పరిక్షలు చేయగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు నిర్ధారించారు. 9 మందిని క్షయ అనుమానిత లక్షణాలు గల వారి తెమడ పరీక్ష నమూనాలను సేకరించి మహబూబ్నగర్, నారాయణ పేట పరీక్షకు పంపించిన్నట్లు డాక్టర్ తెలిపారు. 192 మందికి క్షయ వ్యాధి వచ్చే లక్షణాలు కనిపిస్తున్నట్లు ,క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు వైద్యాధికారి అఫ్రోజ్ పాషా అవగాహన కల్పించి మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు, కళ్లేరావడం, రాత్రిపూట చెమటలు పట్టడం, తరచూ జ్వరం రావడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలన్ని తెలిపారు. క్షయ పట్ల ఏమాత్రం అలసత్వం వహించిన చాలా ప్రమాదమన్ని చివరకు మృత్యువాత పడే ప్రమాదం ఉందన్ని పలు సూచనలు సలహాలు సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యక్తి గతపరిశుభ్రత పాటించడం మరియు వ్యాధి సోకిన వ్యక్తులతో జాగ్రత్తగా ఉండటం ద్వారా క్షయవ్యాధిని నివారించవచ్చన్నారు. వ్యాధి వ్యాప్తి చెందినట్లయితే సంబంధిత మందులు పూర్తిస్థాయిలో వాడితే వ్యాధి నయమవుతుందన్నారు. అదేవిధంగా వానకాలం ప్రారంభం కావడం పట్ల సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ అఫ్రోజ్ పాషా సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాణి తేజస్విని,ఏఎన్ఎం సత్యనారాయణమ్మ, లక్ష్మీదేవి, సుధారాణి, ల్యాబ్ టెక్నీషియన్ రాఘవేంద్ర , టీబీ స్టాఫ్ కేశవ్, బలరాం, గోపాలకృష్ణ, సూపర్వైజర్ యాదమ్మ ,వెంకటేష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 పడకల ఆస్పత్రికి ప్రహరీ గోడ ఏది..? : జిల్లా కలెక్టర్ కు బిజెపి నేత పిర్యాదు





**మద్దూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం చుట్టు కాంపౌండ్ వాల్ లేక ఆస్పత్రి స్థలం ఆక్రమణలకు గురౌతుందని,బీజేపీ మండల అధ్యక్షుడు శంకర్ బుధవారం నారాయణ పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు పిర్యాదు చేశాడు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లు పోసి కట్టించిన ఆస్పత్రికి ప్రహరి గోడ నిర్మించకుండ వదిలేశారని దీంతో ఆస్పత్రి స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమిస్తూ కిరాయలు వసూలు చేస్తునారని, అలాగే ఆస్పత్రి ఆవరణలో పందులు సంచరిస్తున్నాయని అసలే ఆస్పత్రికి పాలైన రోగులకు దోమల బెడద ఎక్కువైందని అన్నారు. ఔట్ పేషెంట్లు రోజుకు 300 వస్తున్నారని, ఉన్న30 బెడ్లు సరిపోక ఒక్కో బెడ్ పై ఇద్దరు లేదా స్టూల్ పై కూర్చోబెడుతున్నారని దీంతో ఇతర ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నారని వెంటనే ఆస్పత్రి స్థలాన్ని సర్వే చేయించి హద్దులు చేసి ప్రహరి గోడకు నిధులు మంజూరు చెయ్యాలని అలాగే ఆస్పత్రి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేల చర్యలు తీసుకోవాలని అందజేసిన పిర్యాదులో ఆయన పేర్కొన్నారు.

## పోరాట కమిటీ. ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలపై తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** యుపిఎస్ .పాఠశాలలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుపిఎస్.ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో జూలై 24 తేదీ నాడు దేవరకద్ర మండల తహసీల్దారు దేవరకద్ర మండల ఉపాధ్యాయ సంఘాల తరపున వినతి పత్రము ఇవ్వడం జరిగింది.తహసీల్దారు ద్వారా ముఖ్యమంత్రి గారికి మెమో రాణా ఇవ్వడం జరిగింది. అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో యుపిఎస్.ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ .అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ ను తక్షణమే విడుదల చేయాలి. జి హెచ్, స్కూల్ అసిస్టెంట్, పి ఎస్ హెచ్ ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి. జీవో నెంబర్ 25 ను సవరించాలి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలి 40 మంది విద్యార్థులు ఉన్నా ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలి .ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు వర్క్ కు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి.అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను విడుదల చేయాలి.పాఠశాల అవసరాలకు కాకుండా వ్యక్తుల అవసరాలకు ఇస్తున్న పైరవీ డిప్యూటేషన్ను రద్దు చేయాలి. 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి.బిఎడ్ బి.ఎడ్ అర్హతలు ఉన్న ఎస్జిటి అందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలి. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 1. 7.2023 నుండి అమలు చేయాలి.సిపిఎస్ రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలనీ తదితర డిమాండ్లతో యుపిఎస్.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తరపున ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె. శంకర్ టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షుడు, డి కృష్ణయ్య టిఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల ప్రధాన కార్యదర్శి, ఎం వేణుగోపాల్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, డి అజయ్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, అర్చన . టీఎస్ యుటిఎఫ్. జిల్లా కార్యదర్శి, పవన్,పి.నారాయణమ్మ టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, టి.విజయలక్ష్మి టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు, సృజన డిటిఎఫ్ , వింధ్యరాణి, విజయలలిత . డిటిఎఫ్. రవీంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో మేదరి మహిళలు సామాజికంగా రాజకీయంగా ఎదగాలి




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు జొర్రీగల శ్రీనివాస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్, రాష్ట్ర కోశాధికారి పాత కోటి ఉమా శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామా కాంత్ గార్ల ఆధ్వర్యంలో శ్రీశైలం క్షేత్రంలో శ్రీ శ్రీ కేతేశ్వర అన్నదాన సత్రం ఆలయం ఆవరణలో.అంగరంగ వైభవంగా మేదరి మహిళా రాష్ట్ర విభాగం సామాజిక ,ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపై జరిగిన శిక్షణ తరగతులలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల మహిళా మణులు శిక్షణా తరగతులలో పాల్గొని ఎవరికి వారే సాటి అన్నట్లుగా అద్భుతమైన ప్రసంగాలతో ఒకరికి మించి ఒకరు పోటీపడుతూ ఎవరికి వారే పోటీ అన్నట్లుగా అద్భుతంగా ప్రసంగాలు చేస్తూ రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు నేటి సమాజంలో ఏ విధంగా మెలగాలో రాష్ట్ర మేదరి మహిళా విభాగాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి సమాజంలో మన పాత్ర ఏ విధంగా ఉండాలి అని రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన శిక్షణను దిగ్విజయంగా ముందుకు తీసుకువెళ్లాలని మీ ప్రతిభను ప్రతి జిల్లాలో విస్తరింపజేయాలని రాష్ట్ర నాయకత్వం తెలియజేయడం జరిగింది. ఇకముందు యువజన విభాగం, ఉద్యోగ విభాగం, డాక్టర్ సేల్, రాజకీయ చైతన్య వేదిక, సంస్కృతిగా , వెదురు ఫెడరేషన్ విభాగం, సోషల్ మీడియా విభాగాలకు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు.

## అంగన్వాడి సెంటర్ పై ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఆగ్రహం



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అంగన్వాడి సెంటర్..సిపిఎస్ పాఠశాల..పంచాయతీ కార్యాలయము ను ఆకస్మిక తనికి చేశారు.అంగన్వాడి సెంటర్ లో రిజిస్టర్ను పరిశీలించారు రిజిస్టర్ లో నమోదు చేసిన విద్యార్థులకు సెంటర్లో ఉన్న విద్యార్థులకు పొంతనలేదని నిర్వాహకురాలు జయదేవి ని ప్రశ్నించారు గది అంధకారంగా ఉందని మెయింటెనెన్స్ డబ్బులతో ఒక బల్బ్ ఏర్పాటు చేసుకోలేరా అని సిబ్బందిని ప్రశ్నించారు కలెక్టర్ వచ్చే సమయానికి అంగన్వాడి సెంటర్ చీకటిమయంగా మారడంతో చీకటి గదిలో పిల్లలకు ఏమి నేర్పిస్తారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు అంగన్వాడి సెంటర్ లో బల్బు ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు సత్యం, శ్రీశైలం, పిఏసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, నాయకులు సూర్య ప్రకాష్ రావు, ఎముక జంగయ్య, భోజిరెడ్డి, వట్టెపు బాలయ్య, తహేరలి, మనోహర్ రెడ్డి, శ్రీధర్, గోపాల్, గుమ్మకొండ రాజు, గణేష్, చంటి, కిషోర్, సత్యనారాయణ, నక్క ప్రదీప్, తదితరులు ఉన్నారు.



**బాలానగర్, మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామరావు జన్మదిన వేడుకలు గురువారం బాలానగర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దయ్యపల్లి చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి ఒకరికి ఒకరు కేక్ తినిపించుకున్నారు. సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రజకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించబోతున్నారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్ , వెంకట చారీ, చెన్నా రెడ్డి, మల్లేష్ యాదవ్, గోపి నాయక్, రమేష్ నాయక్, లక్ష్మయ్య, సేవ్యా నాయక్, గణేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, నరేందర్, మహేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సస్పెండ్ అయిన కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలి

**కోడేరు, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో సస్పెండ్ అయిన నలుగురు పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలని కోడేరు మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఒక ప్రకటనలో కోరారు. పంచాయతీ కార్యదర్శులను ప్రతి పనిలో భాగస్వామ్యం చేస్తూ, పని ఒత్తిడి కలిగిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తూ నేడు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయడం సమంజసం కాదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు ఏది చెప్తే సెక్రటరీలు కూడా అదే చేశారని, అంతకుమించి ఎలాంటి సొంత నిర్ణయాలు తీసుకోలేదని, ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు గుర్తించి సానుకూల దృక్పథంతో నలుగురు పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలని పలువురు పంచాయతీ కార్యదర్శులు కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టాలి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం చేపట్టాలని కల్వకుర్తి ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని ముకురాల గ్రామంలో



మంజూరైన ఎనిమిది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశను పంచాయతీ కార్యదర్శి దీపతో కలిసి పరిశీలించారు, కల్వకుర్తి మండల పరిధిలో దాదాపు 426 ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 300 ఇండ్లు నిర్మాణ పనులు చేపట్టారని ఎంపీడీవో తెలిపారు, మిగతా ఇండ్లను ఈనెల 31వ తేదీ నాటికి నిర్మాణ పనులు చేపట్టకపోతే రద్దుచేసి వేరే అర్హులకు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం బేస్మెంట్ వరకు పూర్తి చేసుకోవాలని సూచించారు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టాలని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు, ఆయన వెంట గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# తెలకపల్లి లో మురుగును తొలగించండి సార్

### - ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో 11వ వార్డులో పేరుకుపోయిన మురుగునీటిని పార దోలాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు, చాలాకాలంగా గ్రామంలోని వివిధ డ్రైనేజీల నుంచి వచ్చే మురుగునీరు ఇల్లా నడుమ పేరుకుపోయి సమస్యగా మారింది. మురుగునీరు ముందుకు వెళ్లకుండా కొందరు ఇలా బేస్మెంట్ల ఎత్తు నిర్మాణాలు చేయడంతో కాలనీలో మురుగునీరు నిలిచిపోయి తీవ్ర అభ్యంతర కరంగా మారింది, దుర్వాసనలు వెదజల్లుతుండగా, మరోవైపు దోమల బెడద నెలకొంది. ఇప్పటికైనా పేరుకపోయిన మురుగునీటిని బయటకి పంపి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. కాలనీలో మురుగునీరు పేరుకపోవడం వల్ల ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. అదేవిధంగా మండల సముదాయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హనుమాన్ విగ్రహం, కళాశాల అడ్డదారి తదితరచోట్ల మురుగునీరు ఎగసి పారడంతో ప్రధాన రహదారి గుంతల మేమే ప్రమాదకరంగా మారింది. సమస్య ఎంతకు అధికారులకు పట్టకపోవడం, శోచనీయకరంగా మారిందని మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామంలోని శ్రీనివాస్ కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో వివిధ పారిశుద్ధ్య సమస్యల పేరుకుపోయి ప్రజలు అవస్థలు గురవుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకొని మురుగునీటి పారుదల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యాధుల బారిన పడకుండా ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు.

## రాబోయేస్థానిక సంస్థల ఎలక్షన్లలో తప్పకుండా గెలుస్తాం - ధన్నోజు నరేష్ చారి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని బిజెపి మండల ఇన్చార్జ్ ధన్నోజు నరేష్ చారి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో గల యోగా భవనంలో నిర్వహించిన మండల స్థానిక సంస్థల మండల కార్యశాల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మూడో స్థానానికి పడిపోయిందని, కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోయిందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లేయమని ప్రజలు తనకు ప్రత్యక్షంగా చెబుతున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద చిన్నారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రమణ రెడ్డి, మండల కో కన్వీనర్ బాబు సాగర్, జిల్లా అధికార ప్రతినిధి రవి కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణయ్య, వసంత గౌడ్, రాము, రాజు, భాషమోని రమేష్, కనుక రమేష్, వెంకట్, లక్ష్మణ్, ఈర్లపల్లి శ్రీను, రవి, శివ, భాను, రవి, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కురుమూర్తి కొండకు పోటెత్తిన భక్తజనం

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు గురువారం అమావాస్య కావడంతో జిల్లా





నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కాలినడకన స్వామివారి కొండకు భారీగా తరలివచ్చారు. సందర్భంగా పల్లె జనులు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చారు.జాతర మైదానం తో పాటు ప్రధాన మెట్లపై బారులు తీరి క్యూ లైన్ లలో నిలుచుని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి. అమావాస్య ను పురస్కరించుకొని వర్షాన్ని లెక్కచేయకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం చేయడం జరిగింది.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాసులు అన్నారు.గురువారం సల్కార్ పేట్ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా గ్రామాలలో కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏ.వి.రాములు, ప్రధాన కార్యదర్శులు రాజు, నరహరి రెడ్డి ఉపాధ్యక్షులు మల్కయ్య, భద్రేశ్వర్, మాజీ ఎంపిటిసి సంఘం అధ్యక్షులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# చారకొండలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు కేకు కటింగ్ చేసి బీఆర్ఎస్ శ్రేణులు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. అనంతరం బాణాసంచార కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాతం శ్రీనివాసులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎగిరే రవీందర్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండె యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కమలాకర్ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ రమేష్, మాది కో ఆప్షన్ నెంబర్ సలీం, బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ చండీశ్వర్ గౌడ్, శ్రీశైలం ,సవారి జంగయ్య, సవారి శ్రీను, ఆరేళ్ల సత్యం గౌడ్ చింతపల్లి గోపాల్ గౌడ్, చింతపల్లి సత్యం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్( మాజీ మంత్రి) కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో వున్న వివేకానంద చౌరస్తాలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కేటీఆర్ రాజకీయపరంగా మంచి పదవులు పొందాలని వారు తెలియజేశారు అంతకుముందు వివేకనంద చౌరస్తాలో కేక్ కట్ కేక్ కట్ చేసి ,ప్రభుత్వా ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ జెడ్పీటిసి విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి ,భీ0 ,రెడ్డి, వాసు రాథోడ్, జమా ల్ పూర్ మాజీ సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి రాజకుమార్, జమ ల్ పూర్ శివా గౌడ్, నారాయణ గౌడ్, నారాయణరెడ్డి, బి రవి, కే.రాజు, రమేష్ పాల్గొన్నారు.



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా చిన్న చింతకుంట మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కోట రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ, సర్పంచ్ మోహన్ గౌడ్, మండల నాయకులు శివశంకర్ గౌడ్, మల్లెల బాలరాజు,వడ్డేమాన్ గ్రామ అధ్యక్షులు సాయిలు,మహిమూద్, అమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు బాలరాం,గుల్లకుంట లక్ష్మణ్, ఎస్ ఐ ఆర్నాల్డ్. జి. రాజు మండల యూత్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, మండల యూత్ ఉపాధ్యక్షులు రియాజ్,అశోక్,రాకేష్, విష్ణు ,గ్రామ నాయకులు, ఆల యువసేన యువకులు పాల్గొన్నారు.



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో గురువారంనెహ్రు చౌరస్తాలోబి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు తెలకపల్లి టౌన్ ప్రెసిడెంట్ భాష మోనిసత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తెలకపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి భారీగారి రమేష్, మండల యూత్ ప్రెసిడెంట్ గుంపని పర్వతాలు, మాజీ ఎంపీటీసీ రమేష్ ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షులు గౌస్ మొహిద్దిన్ మండల నాయకులు ఏత్తపు రవి, బాబు గౌడు మాజీ వార్డు సభ్యులు సాయిరాం,రమేష్ రాకేష్ రాము రాము అఖిల్ మధు కృష్ణ మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

## నేడు కల్యాణ మండపానికి భూమి పూజ చేయనున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ : డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుద్ధ పాడ్యమి శుక్రవారం రోజు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం కల్యాణ మండప నిర్మాణం చేపట్టడం జరుగుతున్నది. ఇట్టి కళ్యాణమండపం నిర్మాణాన్ని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది.భక్తులు,దాతలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అలయ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు శరణయ్య స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి, గత 19 నెలలుగా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్నందున - జిల్లా కలెక్టర్ బీఎం.సంతోష్ కి వినతి పత్రం



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో వరంగల్ రైతు డిక్లరేషన్ రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి, గత 19 నెలలుగా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్న నేపథ్యంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణ సూచన మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రైతుల పక్షాన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం.సంతోష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్దా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణ మాఫీని అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పి 19 నెలల పాలన పూర్తయినా, నేటికీ 60శాతం మంది రైతులకు రుణమాఫీ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం చాలా బాధ కరం అని అన్నారు. రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్, రబీ కలుపుకుని ఏడాదికి రూ.15,000 ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొని, నేటి వరకు కాలయాపన చేసి ఖరీఫ్, రబీకు కలిపి రూ.12,000లకు కుదిస్తున్నామని చెప్పి అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు మూడు పంటలకు ఎగనామం పెట్టి, స్థానిక సంస్థల ఎన్నికలకు రైతు వ్యతిరేకతకు భయపడి ప్రస్తుత ఖరీఫ్కు ఎకరాకు కేవలం రూ.6,000 మాత్రమే విడుదల చేయడం అన్యాయమనిన్నారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి రాగానే సమగ్ర పంటల బీమా పథకాన్ని, రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి, 19 నెలల పాలన గడుస్తున్నా నేటీ వరకు పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పంటల బీమా యోజన) పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తేవడం లేదని ఇది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం, వరంగల్ రైతు డిక్లరేషన్లో 10 రకాల పంటలకు బోనస్ ఇచ్చి, రైతాంగానికి అండగా నిలబడతామని చెప్పిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం వడ్లకు మాత్రమే ఇస్తామని, అవి కూడా సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని రైతాంగాన్ని మోసం చేసింది. డిమాండ్లు : ఎటువంటి ఆంక్షలు లేకుండా మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల వ్యవసాయ రుణ మాఫీ హామీని సంపూర్ణంగా అమలు చేయాలని అన్నారు. 10 రకాల పంటలకు– వరి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరకు, జొన్న పంటలకు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎకరాకు రూ. 15 వేలు చెల్లించాలి. రైతు భరోసాను కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేసి రైతాంగాన్ని అదుకోవాలని అన్నారు. ప్రతి జిల్లాలో విజిలెన్స్ %డ% మానిటరింగ్ విభాగం ఏర్పాటుచేసి నకిలి విత్తనాలు విక్రయించే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్ర పరికరాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, రాష్ట్ర కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు బలరాం రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,ఓబీసి మోర్చ్ అధ్యక్షుడు దాస్,రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్,మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీపాద రెడ్డి ,టి.శ్రీనివాసులు,బిజెపి నాయకులు పాండు, ఢిల్లీవాల కృష్ణ ,గోకారి, మాల్ దొడ్డి,పాండు రెడప్ప,మోహన్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్పీ డీ.జానకి




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్పీ. డీ.జానకి గురువారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించి, రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతలను భాగంగా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ సదస్సు ఏర్పాటు చేశారు.గతంలో చేసిన తప్పులు మరిచి, సత్ప్రవర్తనతో ఉండాలని, రానున్న ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడవద్దన్నారు. చట్టాలను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కల్పించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. రౌడీషీటర్లపై పోలీసు శాఖ నిరంతర నిఘా కొనసాగుతుందని,చట్టాన్ని ఉల్లాంఘిస్తే చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు, కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటిసి వెంకటయ్య యాదవ్ ని పరామర్శించిన రాజా శ్రీకృష్ణదేవరావు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గురువారం రోజు వనపర్తి మండల మాజీ జెడ్పీటిసి ఏర్పులవెంకటయ్య యాదవ్ ను పరామర్శించిన శ్రీకృష్ణదేవరావు గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొంది తదనంతరం విశ్రాంతి తీసుకుంటున్న వనపర్తి మండలం మాజీ జెడ్పీటిసి ఏర్పుల వెంకటయ్య యాదవ్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న వనపర్తి సంస్థానాధీశులు రాజా శ్రీ కృష్ణదేవరావు రాజావారి వెంట సంజీవ సాగర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : యు ఎస్ పి సి



**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశల వారి పోరాటాల్లో భాగంగా ఈరోజు దామరగిద్ద ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్పీసీ) ఆధ్వర్యంలో దామరగిద్ద మండల తాసిల్దార్ తిరుపతయ్య కు మెమొరాండం సమర్పించడం జరిగింది. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, జీవో నెంబర్ 25 ను సవరించి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలని కోరారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుల పెన్షన్ ,బెనిఫిట్స్ విడుదల చేయాలి, పీఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలి. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ను వర్తింప చేయాలి. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలని,జీ ఓ 317 వల్ల స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు వారి సొంత జిల్లాలకు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలతోపాటు జి హెచ్ ఎం , పి ఎస్ హెచ్ ఎం పదోన్నతుల షెడ్యూల్ను విడుదల చేయాలని, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలన్నారు. కేజీబీవీ, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే బాలాజీ, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప, కార్యదర్శి వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల సౌకర్యం లేక రోడ్డెక్కిన విద్యార్థులు

### - విద్యార్థులకు మద్దతు తెలిపిన పిడిఎస్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మూత్రశాలలు,మరుగుదొడ్ల, నీటి సౌకర్యం లేకుండా విద్యార్థులు హాస్టల్‌లో ఉండి ఎట్లా చదువుకుంటారు (పిడిఎస్ యు) మండల అధ్యక్షుడు బి.మహేష్ అన్నారు. ధన్వాడ మండలం కేజీబీవీ టైప్ 4 బాలికల వసతిగృహము లో విద్యార్థులకు సరైన సౌకర్యం లేక రోడ్డుపై బేటాయించిన విద్యార్థులు, విద్యార్థులకు మద్దతు తెలిపిన (పి.డి.ఎస్.యు నాయకులు. ఈ సందర్భంగా (పి.డి.ఎస్.యు మండల అధ్యక్షుడు బి.మహేష్ మాట్లాడుతూ ధన్వాడ మండలంలో ఉన్న కేజీబీవీ టైప్ -4 బాలికల వసతిగృహము లో వారం రోజులుగా విద్యార్థులకు వాటర్ సౌకర్యం నిలిచిపోవడంతో వారం రోజులుగా విద్యార్థులు స్నానాలు కూడా చేయలేని పరిస్థితి.మూత్రశాలలు, మరుగుదొడ్ల, డ్యామేజ్ కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురైన పరిస్థితి ఉన్నది. రెండు మూడు రోజులుగా రిపేర్ చేయిస్తున్నమంటూ కాలమేలదీస్తున్నరే తప్ప సమస్యను పరిష్కరించడం లేదని ఆగ్రహించిన విద్యార్థులు,(పిడిఎస్ యు) నాయకులు కిష్టాపూర్ రోడ్డుపై 30 నిమిషాలకు పైగా రాస్తారోకో నిర్వహించారు.జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ గోవిందరాజులు, జిసిడిఓ నర్మదా మేడం , పోలీసులు రాస్తరోకో సంఘటన స్థలానికి చేరుకొని ఎట్టి పరిస్థితుల్లో ఈరోజు సాయంత్రం కల్లా మీ సమస్య పరిష్కరిస్తామని విద్యార్థులకు విద్యార్థి సంఘ నాయకులకు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో (పి.డి.ఎస్.యు) నాయకులు రమేష్ ,గణేష్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది

### - టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సభ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మండల విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో యూత్ సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను తిప్పి కొట్టే విధంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు ప్రజల మాకు వచ్చింది మోసపోమని తెలుసుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పార్టీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలెబుల్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** 2025-26సం.గాను జిల్లాలో ని బెస్ట్ అవైలెబుల్ స్కూల్స్ లలో మిగిలి పోయిన సీట్ల భర్తీ కొరకు అర్హులైన ఎస్సి విద్యార్థుల నుండి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు గాను ఈనెల 25 నుండి 31 వరకు గడువు ఉన్నట్లు గడువులోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 1వ తరగతిలో బాలురకు 9, బాలికలకు 3, 5వ తరగతిలో బాలురకు13బాలికలకు 7 సీట్లు మిగినట్లు తెలిపా రు.ఇంతకు పూర్వం కుటుం బంలో బెస్ట్ అవైలెబుల్ స్కూల్ అడ్మిషన్ పొందిన కుటుంబంలోని వారు ఉంటే అట్టి వారు అనర్హులని తెలిపారు. దరఖాస్తు దారు యొక్క కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాలవారికి 1.50 లక్షలు పట్టణ ప్రాంతాల వారి కి రెండు లక్షలు మించరాదని 1వ, తరగతిలో చేరగోరు వారి పుట్టిన తేది1.6.2019 నుండి31.5.2020లోపు జన్మించిన వారు మాత్రమే అర్హులని, మీసేవ ద్వారాపొందిన భర్త్ సర్టిఫికేట్, కులం ఆదాయం, తదితర ధృవపత్రాలు కలిగిఉండి తప్పనిసరిగా దరఖాస్తుకు జతపర్చాలని ఆయన తెలిపారు.

# సమకాలీన పరిస్థితుల పట్ల సమగ్ర అవగాహన సమర్థ నాయకులు కె.టి.ఆర్

### - తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** మాజీమంత్రిబి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి కేక్‌కట్‌చేసి కార్యకర్తల హర్షధ్వానాలతో కె.టి.ఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమకాలీన పరిస్థితుల పట్ల సమగ్ర అవగాహన కలిగిన నాయకుడు కె.టి.ఆర్ అని ప్రశంసించారు. సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజల సమస్యలను ఎండగడుతూ నేటి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కె.టి.ఆర్ భవిష్యత్తు తెలంగాణ నాయకుడని స్పష్టం చేశారు. కె.టి.ఆర్ పేరిట ప్రత్యేక పూజలు మాజీ కౌన్సిలర్ ఉగ్గం. తిరుమల్ ఆధ్వర్యములో స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయములో కె.టి.ఆర్ కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చి కెటి.ఆర్‌ని దీవించారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి మాట్లాడుతూ కె.టి.ఆర్



భవిష్యత్తు తెలంగాణకు, పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు రక్షగా ఉండి ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో మాజీ కౌన్సిలర్స్, నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొని కె.టి.ఆర్ కిజన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

## ఛలో దోస్త్.. చెస్ ఆడదాం..

### - పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం శ్రీకారం





**పాలమూరు, మేజర్ న్యూస్:** పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం చెస్ నెట్వర్క్ టీం ఆధ్వర్యంలో దేవరకద్ర మండల పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 164 చదరంగం బోర్డులతో పాటు చెస్‌పుస్తకాలు కూడా గురువారం పంపిణీ చేయ డం జరిగింది. పాలమూరు ఎన్నారై ఫోరం కన్వీనర్ మహిపాల్ రెడ్డి, మాట్లా డుతూ పాలమూరు ఎన్నారై ఫోరం చెస్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలో తీసుకోవాలని యూత్, విద్యార్థుల ఎక్కువ సంఖ్యలో మొబైల్ ఫోన్ చూస్తూ కాలం గడిపేస్తున్నారు కాబట్టి ఇలాంటి టైంలో ఒక గేమ్ ఉంటే ఎలా ఉంటుం దని ఆలోచన దృక్పథంతో మొదలైన ఈ గేమ్ చెస్ ఆట విద్యార్థులకు ఆలోచ న దృక్పథం పెంచుతుంది, ఎలా విజయం సాధించి దిశగా చెస్ ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఏదైనా ఆటలు ఆడేటప్పుడు ఉదాహరణకు ఒక క్రికెట్ తీసుకుందాం ఈ ఆటలో 11 మంది ఆడతారు కానీ ఎవరో ఒకరు మంచిగా ఆడకపోయినా గెలవలేక పోతారు. కానీ ఈ చదరంగం ఆటలో గెలిచిన ఓడిన ఒక్కరే ఆడుతారు. అంటే తప్పు ఎవరు చేశారు అన్నది తెలిసి పోతుంది ఎందుకు ఓడిపోయాను అనే కారణం తెలుసుకుంటాం ఇప్పుడు ముందుకు వెళ్లడానికి ఈ గేమ్ ఉపయోగపడుతుంది. పాలమూరు ఎన్నారై ఫో రం వ్యవస్థాపకులు రవిమోరెడ్డి, చెస్ నెట్వర్క్ టీం సుధీర్, సంజయ్, హరిరాజ్, రాజన్న, చదరంగం బోర్డులను స్పాన్సర్స్ శివారెడ్డి ,తిరుపతిరెడ్డి, రఘువీర్. ఈ కార్యక్రమంలో పాలమూరు ఎన్నారై ఫోరం కన్వీనర్ మహిపాల్ రెడ్డి, చెస్ కోచ్ ఆనంద్ బాబు, మండల విద్యాధికారి బాలన్న, ప్రధాన ఉపా ధ్యాయులు నాగేంద్రమ్మ, సురేఖ, శివకుమారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి

### - జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. గురువారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మట్ట నరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆచారి హాజరై మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా కార్యకర్తలు నాయకులు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ప్రభుత్వంపై తిరగబడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నరాన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బండెల రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిష్టారెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, నాయకులు సురేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీశైలం, శ్రీనివాసులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**వనపర్తి జిల్లా :**

**పాన్‌గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల**

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**9948271112**